/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
28-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 239
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, గురువారం, తిథి : చతుర్దశి సా.06.49 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, ఉ:04.29 వరకు, వర్జ్యం: ఉ.10.24-11.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.07-10.55 వరకు, రాహుకాలం: మ.01.36-03.05 వరకు



## ట్రంప్ మోసగాడే

తేల్చేసిన న్యూయార్క్ జడ్జి

**వాషింగ్టన్, సెప్టెంబర్ 27 :** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ ట్రంప్, అతని కుమారులు దాదాపు పదేళ్లపాటు తప్పుడు ఆర్థిక నివేదికలను సమర్పించారని న్యూయార్క్ న్యాయమూర్తి స్పష్టం చేశారు. ట్రంప్ మోసానికి పాల్పడ్డారంటూ ఆయన తేల్చిచెప్పారు. ట్రంప్ తన కంపెనీ ఆస్తుల విలువను అధికంగా అంచనా వేయడం ద్వారా పలు ..మిగతా 2లో

# కేసీఆర్ లేకుంటే..
# నీకున్న అర్హతేంటి?

## మోడీ, కిషన్‌రెడ్డిలు తండ్రి పేరుతో రాజకీయాల్లోకి రాలేదు..

తెలంగాణకు ఎవరేం ఇచ్చారో తేల్చుకుందామా..?

భాగ్యలక్ష్మి వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా?

అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టడమే రాజకీయమా..?

డీపీఆర్ కూడా సమర్పించని పాలమూరుకు జాతీయ హోదా ఎలా సాధ్యం?

టీఆర్ఎస్ కోసం ఇంటిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీని అవమానించిన మూర్ఖుడు కేసీఆర్

కేటీఆర్‌పై బండి సంజయ్ ఫైర్



**కరీంనగర్, సెప్టెంబర్ 27 (మనం బ్యూరో):**

నీ తండ్రి కేసీఆర్ లేకుంటే.. నీకున్న అర్హతేంటి..? మోదీ, కిషన్ రెడ్డి నీ లెక్క అయ్య పేర్లు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదు.. పదవులు సంపాదించలేదు? తెలంగాణ ఉద్యమాన్ని అడుగడుగునా అవమానించిన మూర్ఖుడివి నువ్వు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణకు ఎందుకు రాకూడదు? కేంద్రం తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్ల రూపాయలిచ్చింది.. మరి మీ ప్రభుత్వం ఏం చేసింది..? కనీసం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేని దుస్థితి మీది.. అంతెందుకు? తెలంగాణకు ఎవరేం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా? డేట్, టైం ఫిక్స్ చేయండి.. పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారి వద్దకు కిషన్ రెడ్డిని ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా.. నువ్వో లేక మీ అయ్యో బహిరంగ చర్చకు సిద్ధమా? ఇదే ఎన్నికల రెఫరెండంగా తీసుకుందాం.. నిజంగా కేసీఆర్ కొడుకువే అయితే.. నీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే నా సవాల్‌ను స్వీకరించాలి అంటూ బీజేపీ ..మిగతా 2లో

# నాకు సొంతిల్లు లేదు.. కానీ..

ప్రభుత్వం లక్షల మంది ఆడబిడ్డలకు ఇళ్లు కట్టించడం సంతోషం

ప్రజలతో మమేకమవడం వల్లే పేదల సమస్యలు నాకు తెలుసు

వారి సమస్యలు తీర్చేందుకే నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తా

ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, సెప్టెంబర్ 27 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన సొంతరాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. ఛోటాఉదయ్‌పూర్ జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. తన పేరు మీద సొంత ఇల్లు కూడా లేదని, అయితే తన ప్రభుత్వం లక్షల మంది ఆడబిడ్డలకు ఇళ్లు కట్టించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలతో మమేకమవడం వల్ల పేదలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో నాకు తెలుసు. వారి సమస్యలు తీర్చేందుకే నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తా. మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించి పేద ప్రజలకు పంచినందుకు చాలా సంతృప్తిగా ఉంది. ఇందులో చాలా ఇళ్లు మహిళల పేరు మీదే ఉన్నాయి. నా పేరు మీద సొంతిల్లు కూడా లేదు. కానీ, నా ప్రభుత్వంలో లక్షల మంది ఆడబిడ్డలు సొంతింటి యజమానులవడం చాలా ఆనందాన్నిచ్చింది అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాతో జరిగిన సమావేశం గురించి ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఇటీవల గాంధీనగర్లోని విద్యా సమీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఇలాంటివి దేశమంతా ప్రారంభించాలని ఆయన కోరారు. ఆ ప్రాజెక్టులో భాగమయ్యేందుకు వరల్ బ్యాంక్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు అని మోదీ తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మంగళవారం గుజరాత్ వచ్చారు. బుధవారం అహ్మదాబాద్లో జరిగిన వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. దీంతో పాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



## ఓట్లు వేయండని అభ్యర్థించాలా

చర్చకు దారి తీసిన విజయ్వర్గియా వ్యాఖ్యలు

**భోపాల్, సెప్టెంబర్ 27 :** త్వరలో మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో బీజేపీ జాతీయ జనరల్ సెక్రటరీ కైలాశ్ విజయ్వర్గియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యప్రదేశ్‌లో ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేసే తమ అభ్యర్థుల జాబితాను బీజేపీ సోమవారం ..మిగతా 2లో



## దేశవ్యాప్తంగా డెంగీ కలవరం..

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

డెంగీ నిర్మూలన, నియంత్రణతోపాటు నిర్వహణ చర్యలు పటిష్ఠం చేయాలి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 :** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇటీవల డెంగీ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాల కేసులు భారీగా పెరుగుతున్నాయి. దీంతో రంగంలోకి దిగిన ..మిగతా 2లో



## జమిలి నివేదికపై కసరత్తు జరుగుతోంది..

జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపకల్పనకు ఇంకా తుది రూపు ఇవ్వలేదు

లా కమిషన్ ఛైర్మన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 :** దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహించే అంశంపై లా కమిషన్ ఛైర్మన్ జస్టిజ్ రితురాజ్ అవస్తీ కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కసరత్తు జరుగుతోందన్నారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపకల్పనకు ఇంకా తుది రూపు ..మిగతా 2లో

## మంచిమాట

లోకంలో అన్నిటికన్నా సులువైన పని నమ్మకాన్ని కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం

# నేడు గణేశ్ నిమజ్జనం..
# శోభాయాత్ర



భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

శోభాయాత్ర కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): నగరంతో పాటు పలు ప్రాంతాల్లో గణేశ్ నిమజ్జనం గురువారం జరుగనుంది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. హుస్సేన్ సాగర్‌తో పాటు పలు ప్రాంతాల చెరువల వద్ద ఏర్పాట్లు చేసారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు బందోబస్తులో నిమగ్నం అయ్యారు. గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంమంత్రి మహమూద్ అలీ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, [illegible] కమిషనర్ రోనాల్డ్ రోస్, పోలీస్ కమిషనర్ ఆనంద్, జియా ఉద్దిన్, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, వివిధ శాఖలకు చెందిన అధికారులలతో కలిసి చార్మినార్ వద్ద నుండి ప్రత్యేక బస్సులలో ఉస్మాన్ గంజ్, మోజం జాహీ మార్కెట్, ఆబిడ్స్, లిబర్టీ, తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌ల మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌లో ఖైరతాబాద్ గణేశుడిని నిమజ్జనం చేసే క్రేన్ నెంబర్ 4 వద్దకు చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. శోభాయాత్ర సందర్భగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ..మిగతా 2లో

# పేద ప్రజల సంక్షేమమే
# కేసీఆర్ ప్రధాన ధ్యేయం



అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన

గంభీరావుపేటలో డబుల్ బెడ్ రూంలను ప్రారంభించిన మంత్రి

378 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

గంభీరావుపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

మంత్రి కేటీఆర్

**సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** రాష్ట్రంలోని నిరుపేద వర్గాల ప్రజల సంక్షేమమే కేసీఆర్ ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని మున్సిపల్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు స్పష్టం చేశారు. తెలంగాణలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ పాలన సాగుతోందన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూంలను ప్రారంభించిన ఆయన, 378 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ విడతల వారీగా డబుల్ బెడ్ రూంలు అందిస్తామని హామీనిచ్చారు. జిల్లాలోని 640 గుడిసెలు, 432 రేకుల షెడ్లు, 907 శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న మొత్తం 1967మంది కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యతగా గృహలక్ష్మి కింద ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ..మిగతా 2లో



## గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు సబబే

హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు

సింగిల్ జడ్జి ఉత్తర్వులకు సమర్థన

అన్ని అంశాలను పరిశీలించాకే తీర్పునిచ్చారని స్పష్టీకరణ

ప్రిలిమినరీ పరీక్ష తిరిగి నిర్వహించాలని ఆదేశం

వివరాలు.. 2లో





## ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

సింగరేణి ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకున్న కేసీఆర్

కవితతో ఎన్నారై బృందం భేటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ సింగరేణి సంస్థకి ప్రక్షపాతి అని, ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ..మిగతా 2లో



## సింగరేణిలో పోరు సైరన్

మోగిన ఎన్నికల నగారా...

అక్టోబర్ 28న పోలింగ్.. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు

గుర్తింపు కార్మిక సంఘంఎన్నికల షెడ్యూల్ జారీ

ఎన్నికల వాయిదాకు యాజమాన్యం విఫలయత్నం

6

వివరాలు.. 5లో

## మరో మారు కేసీఆర్ ప్రభుత్వం ఖాయం



కోటపల్లి రిజర్వాయర్ ఆధునీకరణకు రూ.40 కోట్లు మంజూరు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 76శాతం డెలివరీలు

తాండూరు పట్టణంలో రూ.50కోట్ల అభివృద్ధి శంకుస్థాపన

రెండోసారి పైలెట్ ఎమ్మెల్యే కావడం ఖాయం

రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

# పేద ప్రజల సంక్షేమమే కేసీఆర్ ప్రధాన ధ్యేయం



(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. తొమ్మిదేళ్ల తమ పాలనలో గంభీరావుపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. 13.5 కోట్లతో లింగన్న పేట - గంభీరావుపేట మధ్య శంకుస్థాపన చేసిన హై లెవెల్ వంతెన పనులు వచ్చే వర్షాకాలంలోగా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. నర్మాల వద్ద మరో రెండు హై లెవెల్ వంతెనలను నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్న గంభీరావుపేటను తిరిగి మున్సిపాలిటీగా చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయితీ కార్యాలయంల వద్ద మూడు కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన మార్కెట్‌ను, మరో మూడు కోట్ల రూపాయలతో లక్ష్మీపూర్ రోడ్డును నిర్మించనున్నట్లు ప్రకటించారు. కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు విశేష అభివృద్ధి సాధించి పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో ఆంగ్ల మాధ్యమంతో బోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుతుంటే, తన గుండె గర్వంతో ఉప్పొంగుతుందని కెటిఆర్ పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగాన్ని అన్ని స్థాయిల్లో అభివృద్ధి పరిచామని, స్వాతంత్ర్య కాలం నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అందించని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఎన్నడూ ఊహించని విధంగా ఆస్పత్రులను అభివృద్ధి పరిచి, అన్ని రకాల వైద్య సేవలు, రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తూ, దేశంలోనే తెలంగాణ ప్రత్యేకత సాధించిందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో చెరువులు ఎడారులను తలపించేవని, ఇప్పుడు ఏ చెరువు చూసినా నిండు కుండలా తొణికిసలాడుతుందని పేర్కొన్నారు. చుక్క నీటికి కరవై గత పాలకుల వద్దకు వెళ్లి, కనీసం తాగునీటినైనా అందించాలని అనేక సార్లు ప్రజలు మొరపెట్టుకుంటే, అప్పటి పాలకులు శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటి బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నేతృత్వంలో తాగునీరే కాకుండా, సాగునీటికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి, ప్రతి ఎకరాకు తాగు, సాగునీరు అందిస్తున్నామని చెప్పడానికి గర్వపడుతున్నానన్నారు. రైతు బంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు, ఎవరూ ఊహించని విధంగా దివ్యాంగులకు ఫించన్ సౌకర్యం, రైతు రుణ మాఫీ, కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలను ఎన్నో అమలు చేస్తూ, దేశ వ్యాప్తంగా తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు.

# కేసీఆర్ లేకుంటే.. నీకున్న అర్హతేంటి..?

(మొదటిపేజీ తరువాయి)

జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ప్రధానిని విమర్శించే కనీస అర్హత కేసీఆర్‌కు గానీ, ఆయన కొడుకుకు గానీ లేదని మండిపడ్డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ లోని కోతిరాంపూర్ చౌరస్తా వద్దనున్న లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాపూజీ సేవలను స్మరించుకున్నారు. అదే సమయంలో కేసీఆర్, కేటీఆర్ లపై నిప్పులు చెరిగారు. క్రిష్ణా నది ద్వారా తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉంటే, అప్పటి ఎపి ముఖ్యమంత్రితో కుమ్మక్కై 299 టీఎంసీలకు అంగీకరిస్తూ సంతకం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. దాన్ని నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సంబంధించి డిపిఆర్ సమర్పించకుండానే జాతీయ హోదా ఇవ్వడం ఎలా సాధ్యం? మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో అనుమతి లేకుండా ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ ఇవ్వరు.. అట్లాంటిది పాలమూరు ప్రాజెక్టు కోసం డీపీఆర్ ఇవ్వకుండా జాతీయ హోదా ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టుకు మొన్న ఒక్క మోటార్ ప్రారంభించి 10 లక్షల ఎకరాలకు నీళ్లిస్తారని కేసీఆర్ ప్రకటించడం పూర్తి హాస్యాస్పదంగా ఉందన్నారు.

తెలంగాణ ఉద్యమ పతాక.. సహకారోద్యమ నేత.. నిజాం వ్యతిరేక ఉద్యమ నేత.. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ.. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖ్బా బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త బాపూజీ అని కొనియాడారు. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి అయిన కొండా లక్ష్మణ్ బాపూజీయే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు ఆయన అన్నారు. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ నివాసమైన 'జలదృశ్యం'లోనే టీఆర్ఎస్ పురుడు పోసుకుందని, ఆ పార్టీ కోసం ఇంటిని సైతం త్యాగం చేసిన మహనీయులు బాపూజీని అవమానించి మూర్ఖుడు కేసీఆర్ అని సంజయ్ విమర్శించారు. అన్నం పెట్టిన చేతులకే సున్నం పెట్టే కేసీఆర్ చెరలో తెలంగాణ తల్లి బందీగా మారిందని వ్యాఖ్యానించారు. ఆనాడు టీఆర్ఎస్‌కు పురుడు పోసిన కొండా లక్ష్మణ్ బాపూజీని అవసరానికి వాడుకుని వదిలేసిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆరోపించారు. ఏనాడు బాపూజీ జయంతి, వర్ధంతులకు హాజరుకాని కేసీఆర్, ఎన్నికలొస్తున్నయని తెలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారంటే ఎంతటి అవకాశవాదో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీపట్ల నిజంగా ప్రేమ ఉంటే 9 ఏళ్లపాటు ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించలేదో కేసీఆర్ సమాధానం చెప్పాలని, తప్పు చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేడు గణేశ్ నిమజ్జనం.. శోభాయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఖైరతాబాద్ వినాయకుడి వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ హైదరాబాద్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అన్ని ఏర్పాట్లను చేస్తూ వస్తుందని గుర్తు చేశారు. గణేశ్ విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే అన్ని రహదారులలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు అడ్డం లేకుండా తొలగించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అవసరమైన ప్రాంతాలలో రహదారుల మరమ్మతులు చేపట్టడంతో పాటు 52 వేల విద్యుత్ లైట్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు త్రాగునీటిని అందించడం 34 లక్షల వాటర్ ప్యాకెట్స్ సిద్ధం చేశామని, ఇందుకోసం 122 స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విగ్రహాల నిమజ్జనం కోసం 125 స్టాండింగ్, 244 మొబైల్ మొత్తం 369 క్రేన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 12 కిలోమీటర్ల మేర బారికేడింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 37 హెల్త్ క్యాంప్‌ల ఏర్పాటు తో పాటు అత్యవసర వైద్య సేవల కోసం 15 హాస్పిటల్స్ లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. శోభాయాత్ర, నిమజ్జనం జరిగే ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసేందుకు 3వేల మంది పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరు రౌండ్ ద క్లాక్‌గా విధులు నిర్వహిస్తారని వివరించారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా 33 అదనపు ట్రాన్స్ పార్మర్ లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా చూసే 68 అడుగుల ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనానికి కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం కోసం 74 ప్రాంతాలలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అదేవిధంగా 33 బేబీ పాండ్స్ ను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 200 మంది స్విమ్మర్లు, 5 బోట్లను కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా లో వచ్చే అసత్యపు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఓఆ దానకిశోర్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఆధ్వర్యంలో 535 ప్రత్యేక బస్సులు నడపనున్నారు. నిమజ్జన శోభాయాత్ర అంతటా భక్తులకు ఇబ్బందులు కలగకుండా వివిధ మార్గాల్లో ఈ బస్సులను నడపనున్నట్లు టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని ఒక్కో డిపో నుంచి 15 నుంచి 20 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేశ నిమజ్జనంలో పాల్గొనే భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సు సర్వీసులకు సంబంధించిన సహాయం కోసం ప్రయాణికులు బస్ స్టేషన్‌ను 9959226154 నంబర్‌లో, కోఠి బస్ స్టేషన్‌లో 9959226160 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# దంచికొట్టిన వాన

## పలు ప్రాంతాల్లో ఈదురుగాలుల వర్షం

## మూడ్రోజుల పాటు వర్షాలన్న వాతావరణశాఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. నగరంలో బుధవారం ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమై ఉంది. అయితే బుధవారం మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఒక్కసారిగా కుండపోత వర్షం కురుస్తోంది. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, షేక్‌పేట, మెహదీపట్నం, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్టలో భారీ వర్షం కురుస్తోంది. వర్షం పడుతుండడంతో నిమజ్జనం ఏర్పాట్లకు ఆటంకంగా మారింది. ట్యాంకుబండ్ ప్రాంతాల్లో నిమజ్జనానికి నగర వాసులు భారీగా తరలి వస్తోండడంతో వర్షంలోనే తడిసి ముద్దవుతున్నారు. నగరంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనదారులు వానలోనే తడుస్తూ ఇళ్లకు బయలు దేరారు. బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు భారీగా చేరింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ శాఖ జీహెచ్ఎంసీని అలర్ట్ చేసింది. రాగల మూడురోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నుంచి శనివారం వరకు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఇప్పటికే అల్పపీడనం ఏర్పడింది. దీనికి తోడు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని, ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురువనున్నట్లు వాతావరణశాఖ చెప్పింది. మరో వైపు హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# దేశవ్యాప్తంగా డెంగీ కలవరం..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం.. అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సంసిద్ధతపై ఉన్నతాధికారులతో సమీక్ష జరిపిన కేంద్ర ఆరోగ్యశాఖ.. డెంగీ నివారణ, నిర్మూలన చర్యలు పటిష్ఠం చేయాలని అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు 95వేల డెంగీ కేసులు నమోదైనట్లు సమాచారం. 91 డెంగీ సంబంధిత మరణాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ, బిహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాల్లో డెంగీ కేసుల సంఖ్య భారీగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డెంగీ నిర్మూలన, నియంత్రణతోపాటు నిర్వహణ చర్యలు పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకు స్క్రీనింగ్ కిట్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందించిందని, ఫాగింగ్‌తోపాటు ఐఈసీ కార్యకలాపాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు పేర్కొంది. వీటితోపాటు ఆరోగ్య కార్యకర్తలకూ శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. డెంగీ నిర్మూలన, నిర్వహణలో భాగంగా పర్యవేక్షణ, కేసుల నిర్వహణ, ల్యాబ్ పరీక్షలు, యాంటీజెన్ టెస్టు కిట్ల సేకరణ వంటి తదితర కార్యక్రమ అమలు ప్రణాళిక (పీఐపీ) కింద రాష్ట్రాలకు తగినన్ని నిధులు అందుబాటులో ఉంచినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ పేర్కొన్నారు.

# జమిలి నివేదికపై కసరత్తు జరుగుతోంది..

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేదని.. దీన్ని ఖరారు చేసేందుకు ఎలాంటి కాలవ్యవధి పెట్టుకోలేదన్నారు. బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. పోక్సో చట్టం, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్‌లపై నివేదికలను ఖరారు చేసి న్యాయ మంత్రిత్వశాఖకు పంపినట్టు చెప్పారు. జమిలి ఎన్నికల నివేదిక రూపకల్పనలో ఇంకా కొంత వరకు చేయాల్సి ఉందని గుర్తించామని.. ఇంకా నివేదిక ఖరారు చేసే పనిలో ఉన్నామన్నారు. 'జమిలి' ఎన్నికల అంశం లాకమిషన్ వద్ద ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు, దేశంలో పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు అన్ని స్థాయిల్లో ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. ఇప్పటికే పలుమార్లు ఈ అంశం తెరపైకి రాగా.. ఇటీవల జమిలి ఎన్నికలు నిర్వహించడంలో సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో మోడీ సర్కార్ ఓ కమిటీ నియమించింది. అయితే, ఇటీవల భేటీ అయిన ఈ కమిటీ 'జమిలి'పై రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది.


# ఓట్లు వేయండని అభ్యర్థించాలా

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇండౌర్ 1 స్థానం నుంచి కైలాశ్ విజయ్వర్గియా పోటీ చేస్తున్నట్లు పేర్కొంది. అయితే, దీనిపై కైలాశ్ స్పందించారు. నేను సీనియర్ నాయకుడిని. ప్రస్తుతం ఎన్నికల కోసం ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు వేయండి అభ్యర్థించలా? జాబితాలో నా పేరు ఉండడం చూసి ఆశ్చర్చపోయా. ఎందుకంటే నాకు పోటీ చేసే ఉద్దేశం లేదు. పార్టీ నా పేరు ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా. కానీ, పార్టీ కోరిక మేరకు కేవలం ఉపన్యాసాలు ఇచ్చి వెళ్లిపోవాలని అనుకుంటున్నా అని మాట్లాడారు. నిజానికి ప్రచారంలో భాగంగా మూడు హెలికాప్టర్లు, మూడు కార్లలో తిరుగుతూ రోజుకు ఎనిమిది బహిరంగ సభలను నిర్వహించాలని ప్రణాళిక సిద్ధం చేశాము. కానీ, మనం అనుకున్నది జరగదు కదా. భగవంతుడు అనుకున్నట్లుగానే జరుగుతుంది. ప్రస్తుతం నేను ఎన్నికల్లో పోటీ చేయాలని.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లాలని ఆయన కోరుకుంటున్నారు. అందుకే పోటీ చేసేందుకు అవకాశం వచ్చింది. నన్ను ఎంపిక చేసినందుకు పార్టీ అంచనాలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తాను అని అన్నారు. కైలాశ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏడుగురు ఎంపీలు, ముగ్గురు కేంద్ర మంత్రులు వివిధ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగనున్నట్లు భాజపా జాబితాలో ప్రకటించింది. ఇదిలా ఉండగా.. కైలాశ్ గతంలో ఇండౌర్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగానే కాకుండా అనేక ఉన్నత పదవుల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు ఆకాశ్ ఇండౌర్ 3 స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# కావేరీ జలాలపై సుప్రీంలో సవాల్ చేస్తాం

- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య



బెంగుళూరు, సెప్టెంబర్ 27: తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం సిద్దరామయ్య... తమవద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని.. సెప్టెంబర్ 25 నాటికి కావేరీ బేసిన్లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడు లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చ గలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే సరిపోతుందన్న సీడబ్ల్యూఆర్సీ ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేసారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు సబబే

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. నోటిఫికేషన్ నిబంధనలను సవరిస్తూ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయకపోవడం చట్ట వ్యతిరేకమేనని పేర్కొంది. అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత సింగిల్ జడ్జి తీర్పు వెలువరించారని, అందులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది. జూన్ 11న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఆదేశించింది. బయోమెట్రిక్ సహా నోటిఫికేషన్లో పేర్కొన్న అన్ని నిబంధనలను తప్పకుండా పాటించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ)కి తేల్చిచెప్పింది. సింగిల్ జడ్జి తీర్పును కొట్టివేయాలని కోరుతూ టీఎస్పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్ను తిరస్కరిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేస్తూ ఈ నెల 23న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీఎస్పీఎస్సీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిష్ప జస్టిస్ అభినందుకుమార్ షావిలి, జస్టిస్ అనిల్కుమార్ జూకంటి ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. టీఎస్పీఎస్సీ తరపున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, అప్పీల్లో ప్రతివాదుల తరపున సీనియర్ న్యాయవాది గిరిధర్రావు, నర్సింగ్, హసీనా సుల్తానా వాడీవేడిగా వాదనలు వినిపించారు.

### బయోమెట్రిక్‌పై వాదన ఆమోద యోగ్యం కాదు

గత ఏడాది అక్టోబర్లో తొలిసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించినప్పుడు 2.83లక్షల మంది వరకు హాజరయ్యారని కమిషన్ చెబుతోంది. అప్పుడు సమర్థవంతంగా బయోమెట్రిక్ నిర్వహించిన కమిషన్.. 2.33 లక్షల మంది పాల్గొన్న జూన్లో మాత్రం భారీ సంఖ్య కారణంగా తీసుకోలేదని చెప్పడం ఆమోదయోగ్యం కాదు. కానిస్టేబుల్ పోస్టులు సహా ఇతర పలు పోస్టుల నియామక పరీక్షలకు బయోమెట్రిక్ తీసుకున్నప్పుడు గ్రూప్-1కు తీసుకోకపోవడాన్ని కమిషన్ సమర్థించుకోలేదు. ఇంకోవైపు 50 వేల మంది పరీక్షకు దూరం కావడం చిన్న విషయమేమీ కాదు. అభ్యర్థుల్లో కమిషన్ విశ్వసనీయత కోల్పోవడమే ఇందుకు కారణంగా కన్పిస్తోంది. నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం ఓఎంఆర్ షీట్లపై ఇద్దరు ఇన్విజిలేటర్ల సంతకాలు ఉండాలి. కానీ కొన్ని షీట్లపై ఒక్కరి సంతకమే ఉంది. దీనికి కమిషన్ సమాధానం సమంజసనీయంగా లేదు. గ్రూప్-1 కంటే ఎక్కువ మంది హాజరైన గ్రూప్-4కు ఓఎంఆర్ షీట్లపై ఫొటో ఇచ్చినప్పుడు గ్రూప్-1కు ఇవ్వకపోవడం అక్రమాలకు ఆస్కారం ఇచ్చేలా ఉంది..'అని ధర్మాసనం అభిప్రాయపడింది.

### ఆ 258 మంది భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుంది..

'నోటిఫికేషన్ నిబంధనల్లో మార్పుచేర్పులు, సవరణలు చేసే అధికారం కమిషన్కు ఉంది. అయితే నోటిఫికేషన్ వెలువరించాక సవరణ చేయాలనుకుంటే ఆ మేరకు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలి. గ్రూప్-4 పరీక్షలకు బయోమెట్రిక్ లేదంటూ అనుబంధ నోటిఫికేషన్ వెలువరించిన కమిషన్ గ్రూప్-1 విషయంలో అలా చేయకపోవడం సమర్థనీయం కాదు. జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ తర్వాత 2,33,248 మంది పరీక్షకు హాజరయ్యారని చెప్పిన కమిషన్.. అనంతరం ఆ సంఖ్యను 2,33,506గా చెప్పింది. ఈ వ్యత్యాసం గ్రూప్-1 మొత్తం పోస్టుల్లో (503) సగం కంటే ఎక్కువ (258). ఒకవేళ నిజంగా అక్రమాలు చోటుచేసుకుని ఈ 258 మంది మెయిన్స్ పరీక్షకు ఎంపికైతే.. అంతమంది మెరిట్ అభ్యర్థులు అవకాశం కోల్పోతారు. వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇక ప్రిలిమ్స్ ప్రాథమిక పరీక్ష అని, పట్టించుకోనవసరం లేదన్న కమిషన్ వాదన కూడా ఆమోదయోగ్యంగా లేదు. ఇరుపక్షాల వాదనలను లోతుగా పరిశీలించాక సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకునేందుకు ఆస్కారం కనబడటం లేదు..'అని బెంచ్ స్పష్టం చేసింది.

### ముగ్గురి వల్ల లక్షల మంది ఇబ్బందుల్లోకి..

ముగ్గురు అభ్యర్థులు మాత్రమే పరీక్షను రద్దు చేయాలని కోరారు. ముగ్గురి కోసం లక్షల మంది భవిష్యత్ ఇబ్బందుల్లో నెట్టడం సరికాదు. 2.33 లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని అప్పీల్ను ఆమోదించాలి..'అని ఏజీ కోరారు. కాగా.. 'అభ్యర్థుల సంఖ్యలో తేడా అక్రమాలు తావిచ్చేదిగా ఉంది. పరీక్షల నిర్వహణలో కమిషన్కు చిత్తశుద్ధి లోపించింది. ఒకసారి పేపర్ లీక్ అయినప్పుడు కట్టుదిట్టమైన భద్రత మధ్య పరీక్ష నిర్వహించాల్సిన కమిషన్.. రెండోసారి కూడా విఫలమయ్యింది. కాబట్టి పరీక్షను రద్దు చేసి నోటిఫికేషన్లోని నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలి..'అంటూ గిరిధర్రావు, నర్సింగ్ వాదించారు.

# ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సంస్థను ప్రైవేటీకరించి నిర్వీర్యం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను అడ్డుకున్నారని గుర్తు చేశారు. సింగరేణ సంస్థ లాభాల్లో 32శాతం వాటాను కార్మికులకు పంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బుధవారం టీబీజీకేఎస్ సంఘం నాయకులు కవితను హైదరాబాద్‌లో కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సింగరేణి కార్మికులను సీఎం కేసీఆర్ ఎప్పుడూ మరచిపోబోరని తెలిపారు. అవకాశం ఉన్న ప్రతిసారి కార్మికులకు ప్రయోజనాలు కల్పిస్తున్నారని చెప్పారు. కార్మికులకు అత్యధిక బోనస్ ప్రకటించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, 2014లో 18 శాతం బోనస్ ఉండగా..2022 నాటికి 30 శాతానికి పెంచామని, ఈ సారి 32 శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పాటు పడుతుందని, తమ పార్టీ అన్ని విధాలుగా కార్మికులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మరియు టీబీజీకేస్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లుపై ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని బీఆర్ఎస్ ఎన్నారైల బృందం పేర్కొంది. మహేష్ బిగాలా ఆధ్వర్యంలో బుధవారం వివిధ దేశాల ఎన్నారైలు మహేష్ తన్నీరు, చందు తల్లా, హరీష్ రెడ్డి, సురేష్ కలిసి ఎమ్మెల్సీ కవితను అభినందించారు. అలాగే వివిధ అంశాలపై వారు చర్చించారు. ఎన్నారైలు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల నుంచి పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అలుపెరగని పోరాటం చేశారని, దాని ఫలితంగానే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో అమెరికాలోని ఎన్నారైలందరు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా బీఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్తామని, అలాగే ఎన్నారైల తరపున ఎన్నికల ప్రచార ప్రణాళికను సిద్ధం చేశారని అన్నారు. వివిధ దేశాల ఎన్నారైలు ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారములో పాల్గొంటారని అలాగే సోషల్ మీడియా క్యాంపెయిన్ అండ్ టెలీఫోనిక్ కాంపెయిన్‌లతో ప్రజల్లోకి బీఆర్ఎస్ పథకాలను తీసుకెళ్తామని తెలిపారు.

## ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన రసూలాబాద్ గ్రామస్తులు

- ప్రాథమిక పాఠశాల భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ



కొమురవెల్లి, సెప్టెంబర్, 27, మనం న్యూస్: కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామస్తులు, సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ కుల పెద్దలు బుధవారం రోజున ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. గ్రామంలో పాఠశాల భవనం మంజరు చేయమని కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించి రూ. 10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ మాజీ సర్పంచ్ విజేందర్, చేర్యాల ఏఎంసి డైరెక్టర్ మెరుగు కృష్ణ గౌడ్, రసూలాబాద్ గ్రామ కుల పెద్దలు, తెరాస పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ గణనాథుని నిమజ్జనం

- గ్రామంలో ఊరేగించి కోనేరు గుండంలో నిమజ్జనం



కొమురవెల్లి, సెప్టెంబర్, 27, మనం న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథున్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆలూరి బాలాజీ, ఏఈఓ వైరాగ్యం అంజయ్య, శ్రీనివాస్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## రైతు రుణమాఫీలో ప్రభుత్వం విఫలం

- ఎన్నికలప్పుడే ప్రభుత్వానికి రుణమాఫీ గుర్తుకువస్తుంది
- కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనగర్ కనకారెడ్డి



మిరుదొడ్డి, సెప్టెంబర్, 27, మనం న్యూస్: రైతుల రుణమాఫీ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనగర్ కనకారెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎన్నికైన తర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పి మళ్లీ ఎన్నికలు వచ్చే సమయంలో ఓట్లు దండుకోవాలని మాఫీ పేరుతో ముందుకు రావడం జరిగిందన్నారు. అయినప్పటికీ లక్ష రూపాయల రుణం తీసుకున్న రైతులకు అందరికీ మాఫీ కాకుండా కొంతమందికి మాత్రమే మాఫీ జరగడం తో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులందరికీ రైతురుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



మిరుదొడ్డి, సెప్టెంబర్, 27, మనం న్యూస్: మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాలతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నెలకొల్పిన గణనాథులు మంగళవారం రాత్రి గంగమ్మ ఒడికి చేరాయి. ఆయా యూత్ సంఘాల అధ్యక్షులు, యువజన సంఘాల సభ్యులు గణనాథుల ముందు నృత్యాలతో, భజన కార్యక్రమాలతో, డిజె డాన్స్‌లతో విఘ్నేశ్వరుని శోభాయాత్రను గ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు గణనాథుని వద్ద పవిత్రంగా భావించే లడ్డు వేలంపాటలో ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లడ్డును దక్కించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీస్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆహ్లాద చంద్లాపూర్

- ఎల్లలు దాటిన గ్రామ ఖ్యాతి
- పర్యాటక, చేనేత కళల కలబోత
- ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక
- ఢిల్లీలో అవార్డు అందుకున్న సర్పంచ్





చిన్నకోడూరు, సెప్టెంబర్, 27, మనం న్యూస్: సిద్దిపేట. ఈ పేరంటేనే అభివృద్ధికి, కొత్తదనానికి మారుపేరు. ఏదైతే సాధించాలన్నాలోచన నాయకుడికి ఉంటుందో, నాయకుని ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొని వెనువెంటనే అమలు చేయడం, ఆ అమలులో అధికారులు, ప్రజలు భాగస్వామ్యం కావడంతో సిద్దిపేట అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా నిలుస్తోంది. ఒకనాడు తాగేందుకు గుక్కెడు మంచినీళ్లకేడ్చిన ఈ ప్రాంతం నేడు ఏకంగా దేశంలోనే అత్యుత్తమ పర్యాటక గ్రామంగా చంద్లాపూర్ ఎంపిక కావడం, ఢిల్లీలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నుండి అవార్డు అందుకోవడం అద్భుతం. ఇదంతా ఏ ఒక్క రోజులోనో, రాత్రికి రాత్రి జరిగింది కాదు. నిరంతర పరిశ్రమ, సరైన ప్రణాళిక విజయాన్ని సాధించిపెడుతుందని మరోసారి చంద్లాపూర్ గ్రామానికి వచ్చిన అవార్డు చాటిచెబుతోంది. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ 4500 పై చిలుకు జనాభా ఉన్న ఓ గ్రామం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జంగు లేపిన ఈ గ్రామం రాష్ట్ర ఏర్పాటు అనంతరం గొప్ప సాహసాన్నే చేసిందని చెప్పవచ్చు. ఎంతో గొప్పగా బతికేందుకు ఆదరువుగా నిలిచే సొంత పొలాలను రాష్ట్ర ప్రభుత్వ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చంద్లాపూర్ గ్రామంలో నిర్మించిన రంగనాయక సాగర్‌లో భూములనూ ఇచ్చి ఉదారతను చాటుకుంది. ఒకనాడు తాగేందుకు నీళ్ల కోసం అల్లాడిన ఈ ప్రాంతం నేడు తలాపునే నిండు కుండలా మూడు టిఎంసీల సామర్థ్యం కలిగిన రంగనాయక సాగర్ జలాశయంతో పర్యాటక అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు పెడుతోంది. ఇప్పటికే విశ్వవ్యాప్తమైన గొల్లభామల చీరలకు ఉత్పత్తి కేంద్రంగా నిలిచిన ఈ గ్రామం ఎప్పుడో తన స్పెషాలిటీని చాటుకోగా ప్రస్తుత సందర్భంలో ఒక వైపు పర్యాటకం, మరో వైపు ప్రాచీన కళ ఈ ప్రాంత సంస్కృతికి నిలువుటద్దంలా నిలిచే గొల్లభామ చీరల ఉత్పత్తి కేంద్రంగా చంద్లాపూర్ తన ప్రాశస్త్యాన్ని మరోమారు విశ్వవ్యాప్తం చేసుకోగలిగింది. ఒక్కరోజుతో ఈ అభివృద్ధి సాధ్యం కాలేదు, దీని వెనుక ఎంతో శ్రమ, అధికారులు, ప్రజల సహకారం అనన్యం. గ్రామ సర్పంచ్ సూరగోని చంద్రకళ రవి అందరితో కలివిడిగా ఉంటూ గ్రామాన్ని ఆహ్లాద చంద్లాపూర్‌గా మార్చడంలో ముందువరుసలో నిలిచింది. మైక్రో వాటర్ షెడ్ కార్యకలాపాల నిర్వహణ, సహజ వనరుల సద్వినియోగం, ప్లాస్టిక్ ఫ్రీ గ్రామంగా పేరు తెచ్చుకోవడమే కాకుండా సోలార్ లైట్ల వినియోగం, గుడ్డ సంచులు, జనపనార సంచులను వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి ఎటు చూసినా పచ్చని చెట్లతో ఊరే ఆకుపచ్చ వర్ణాన్ని అలుముకుంది. ఒక వైపు సాంస్కృతిక అస్తిత్వాన్ని గొల్లభామ చీరల ద్వారా చాటుకుంటూనే మరో వైపు పర్యాటక ప్రాంతంగా నేడు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల సిద్దిపేట మురిసిపోతుంది.

### మరింత మెరుగ్గా

అత్యంత మహిమాన్విత రంగనాయక స్వామి దేవాలయం కలిగిన ఈ గ్రామం పట్టుదలకు, ఐక్యతకు మారుపేరు. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ఆదేశాలు, సూచనలతో ఎప్పటికప్పుడు తమకు తాముగా మార్పు చెందుతూ అభివృద్ధి పథంలో వడివడిగా అడుగులు పెడుతోంది.

### టూరిజం డెస్టినేషన్ సెంటర్‌గా

ఇప్పటికే సిద్దిపేట విద్య, వైద్య, పచ్చదనం, పరిశుభ్రత, క్రీడా రంగాల్లో 50 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులను సొంతం చేసుకోగా, మరికొద్ది రోజుల్లోనే పర్యాటక ప్రాంతంలోనే ది బెస్ట్ ప్లేస్‌గా టూరిజం డెస్టినేషన్ సెంటర్‌గా మారబోతోంది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రంగనాయక సాగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వందకోట్లు కేటాయించగా పనులన్నీ శరవేగంగా సాగుతున్నాయి. మాల్దీవ్స్‌ను మించేలా టూరిజం స్పాట్‌గా మారేందుకు వడివడిగా అడుగులు పడుతుండడంతో పాటు రంగనాయక సాగర్‌కే తలమానికంగా నిలిచే ఐలాండ్ పై హోటల్స్ నిర్మాణం కూడా మొదలయ్యాయి.

### ఢిల్లీలో అవార్డు

జాతీయ స్థాయిలో బెస్ట్ టూరిజం విలేజ్‌గా చంద్లాపూర్ గ్రామం ఎంపిక కాగా బుధవారంనాడు ఢిల్లీలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రతినిధి అజయ్ భట్ చేతుల మీదుగా సర్పంచ్ సూరగోని చంద్రకళ రవి, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ రవి మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవ, తగిన సూచనలతో చంద్లా పూర్ గ్రామం నేడు ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపికైందని, తమ హయాంలో అవార్డు రావడ వం సంతోషంగా ఉందన్నారు.

### మంత్రి హరీష్‌రావు హర్షం



బెస్ట్ టూరిజం విలేజ్‌గా చంద్లాపూర్ ఎంపిక వడం పట్ల రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు హర్షంవ్యక్తం చేశారు. ఒకనాడు తాగునీటి కోసం తంటాలు పడిన ఈ ప్రాంతం నేడు రంగనాయక సాగర్‌లాంటి గొప్ప ప్రాజెక్టు నిర్మించుకోవడంలో చంద్లాపూర్ భూ నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. కొద్ది రోజుల్లోనే రంగనాయక సాగర్ ది బెస్ట్ డెస్టినేషన్ సెంటర్‌గా మారబోతుందన్నారు.

### కృషి పట్టుదలకు నిదర్శనం

### జెడ్పి చైర్మన్ రోజారాధాకృష్ణ శర్మ



కాళేశ్వరంలో భాగంగా రంగనాయక సాగర్ నిర్మాణం మంత్రి హరీ ష్‌రావు కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు. నాడు సిద్దిపేటకు గోదావరి జలాలు అన్న ట్యాగ్‌లైన్ నేడు నిజమై చంద్లాపూర్ గ్రామ పక్కనే నిండు కుండలా గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతుంటే సంతోషంగా ఉంద న్నారు. మంత్రి హరీష్‌రావు స్ఫూర్తితో గ్రామాన్ని బెస్ట్ టూరిస్ట్ గ్రామం గా అవార్డు తీసుకురావడంలో కృషి చేసిన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.

## మహిళల పట్ల చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్

- 33 శాతం మహిళా బిల్లు ప్రవేశపెట్టిన ఘనత బీజేపిదే
- బిఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- బిఆర్ఎస్ తీరు పట్ల బీజేపి నాయకుల ఆగ్రహం



దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 27, మనం న్యూస్: మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడమే తప్ప మహిళలకు చేసిందేమీ లేదని, మహిళా సాధికారత పేరుతో ఎన్నికల ముందు మరో కొత్త డ్రామాకు తెర లేపిందని, మహిళలెవరూ బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివ ప్రసాద్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున దుబ్బాక పట్టణంలో విలేకర్లతో వారు మాట్లాడుతూ మహిళా గ్రూపులకు సంబంధించిన వారికి ఫోన్ చేసి అధికారులతో సమావేశం ఉందని, సమావేశానికి రాకపోతే పావులా వడ్డీ రుణాలు రావని చెప్తూ దుబ్బాక పట్టణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ ఈ సమావేశానికి అధికారులు కాకుండా ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిని పిలిచి బిఆర్ఎస్ పార్టీ పథకాలను ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. అధికారిక సమావేశం ఏర్పాటు చేస్తే స్థానిక ఎమ్మెల్యే రఘునందన్‌రావును పిలవకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. పావులా వడ్డీ రుణాల పేరుతో మహిళలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. పది సంవత్సరాలుగా మహిళల కోసం ఏమీ చేయని ఈ ప్రభుత్వం ఇప్పుడు మహిళా సంక్షేమానికి కృషి చేస్తామని గొప్పలు చెప్పడం సరికాదన్నారు. బీడీ పిఎఫ్ కలిగిన మహిళలకు ఇంత వరకు పింఛన్‌లు మంజూరు కావడం లేదని, దీన్నిబట్టే మహిళల పట్ల బిఆర్ఎస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏంటో నిరూపితమవుతుందన్నారు. మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వమని, చట్ట సభల్లో మహిళలకు ప్రాధాన్యత ఉండాలనే లక్ష్యంతో 33 శాతం మహిళా బిల్లును ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే కల్లబొల్లి మాటలను మహిళలెవరూ నమ్మవద్దని, ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా బిఆర్ఎస్ పార్టీని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఈసారి తెలంగాణలో బీజేపి జెండా ఎగరడం తథ్యమన్నారు. కుల సంఘాలకు భవనాలు కట్టిస్తామని ప్రొసీడింగ్‌ల పేరుతో డ్రామాకు తెర లేపారని, గతంలో ఇచ్చిన ప్రొసీడింగ్‌లు ఎన్ని భవనాలు నిర్మించారో సమాధానం చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని, మరోమారు రఘునందన్‌రావు ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సుంకు ప్రవీణ్, పగడాల నరేందర్, మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ, గాజుల భాస్కర్, భాస్కర్‌రెడ్డి, మరాఠి బాబు, బెజ్జంకి సప్తగిరి, మల్లుగారి రమణారెడ్డి, పల్లె మనోజ్, కనకరాజు, కారంకటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి

- పశుసంవర్ధక శాఖ జేడికి వినతిపత్రం అందజేత



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 27, మనం న్యూస్: రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. గొర్రెల మేకల పెంపకం సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ జేడి జగత్ కుమార్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పంపిణీ నత్తనడకన సాగుతుందన్నారు. జిల్లాలో సుమారు ఆరు వేల మంది గొల్లకురుమలు పుస్తెమట్టెలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి డిడిలు కట్టి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం గొర్రెలు అందించడం లేదని, దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ఎన్నికల కోసం ఓట్ల పథకంగా మార్చిందని, ఎన్నికలు వచ్చినప్పుడు తూతూ మంత్రంగా గొర్రెలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేసి డిడిలు కట్టిన లబ్ధిదారులకు గొర్రెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుతి శ్రీనివాస్, బాపురాజ్, కొలుపుల రాజేష్, కొలుపుల యాదయ్య, ఓరుగంటి శ్రీనివాస్, ఎంటి వెంకటేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్



చేర్యాల, సెప్టెంబర్, 27, మనం న్యూస్: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ అన్నారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన మహాసభకు మండల అధ్యక్షులు బొజ్జ బాలకృష్ణ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు.

రానున్న ఎన్నికల్లో నిరుద్యోగుల చేతిలో బిఆర్ఎస్ పతనం ఖాయమన్నారు. ప్ర భుత్వ శాఖల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయ డం లేదని, దీని మూలంగా ఉపాధి లేని నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

ప్రభుత్వం వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఏఐవై ఎఫ్ నాయకులు గూడెపు సుదర్శన్, కోడిపల్లి రాజు, గుజ్జుక రమేష్, తు మ్మల ప్రభాస్, బుద్ధిని వంశీ, గణేష్, రాజు, మల్లేష్, కనకయ్య, సిద్ధులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే విజయం మనదే

- బీజేపి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : కష్టపడితే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడంతోపాటు సిద్దిపేటలో కాషాయ జెండా ఎగురడం తథ్యమని బీజేపి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నేడు కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధీ అయిందన్నారు. కేసీఆర్ కుటుంబ కదంబ హస్తాల నుండి తెలంగాణను విముక్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అది బీజేపితోనే సాధ్యమన్నారు. సిద్దిపేటలో బీజేపి పుంజుకుందని, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని, నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కోర్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు విద్యాసాగర్, బాలేష్ గౌడ్, వంగ రామచంద్రారెడ్డి, రామచంద్రరావు, వెంకటరమణ, ఉడుత మల్లేశం, ఉపేందర్‌రావు, బూరుగు సురేష్ గౌడ్, కోడూరి నరేష్, రోశయ్య, విభీషణ్ రెడ్డి, తొడుపునూరి వెంకటేశం, శ్రీనివాస్, శివకుమార్, అరుణరెడ్డి, సుగుణ, లక్ష్మి, లతతోపాటు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం

- మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్, 27, మనం న్యూస్ : సామాజిక అభివృద్ధిలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల సిద్దిపేటలో జరిగిన టియుడబ్ల్యూజే ఎన్నికల్లో సీనియర్ జర్నలిస్టు అల్వాల కృష్ణ గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా బుధవారం ఎంపి ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక మండలం పోతారంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని, నేడు తెలంగాణ అభివృద్ధిలో వారంతా కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ఎందరో జర్నలిస్టులకు చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో టికెటుల ఇచ్చి వారి గెలుపుకు దోహదపడిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, జర్నలిస్టులు బాల్‌నర్సయ్య, జూపల్లి నర్సింలు, నాగార్జున , షఫీ, మహేష్, కర్ణాకర్, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిలివేరి రాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి.. వ్యాధులు సంక్రమిస్తున్నాయి



కోస్గి. సెప్టెంబర్ 26, (మనం న్యూస్): కోస్గి మండల పరిధిలోని పలు గ్రామాలలో మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ వ్యాధులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ప్రతి ఆస్పత్రిలో చిన్న,పెద్ద లేకుండా వ్యాధులు వేగవంతంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగాఉంటేనే వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉంటారు. మండల కేంద్రంలోని అమ్మ ఆస్పత్రిలో రోజుకు 5 డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి .

## పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

- పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి




దౌల్తాబాద్ సెప్టెంబర్, 27 (మనం న్యూస్) వార్షిక తనిఖీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.పెండింగ్లో కేసులు లేకుండా, త్వరితగతిన పూర్తి చేసి నిందితులకు శిక్షలు పడేటట్లు చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల నిమిత్తం పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్సై రమేష్ కు సూచించారు.అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై, అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం మండల కేంద్రం తో పాటు, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా రాబోయే ఎమ్మెల్యేల ఎలక్షన్ సందర్భంగా పబ్లిక్ రిలేషన్ ఎక్కువగా పెంచుకోవాలని, ఏదైనా ఇన్సిడెంట్ అయిన వెంటనే తెలిసేటట్టుగా తస్తంబాలు కొనసాగించాలని సూచించారు. అందరూ తమ తమ వర్టికల్లో ఎక్కువ మార్కులు వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ సంవత్సరంలో గత 8 నెలలుగా చూసుకుంటే దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ ఉత్తమ సేవలందిస్తున్నది. అందుకుగాను వికారాబాద్ జిల్లా కలెక్టర్ దౌల్తాబాద్ ఎస్. ఎచ్.ఓ.కి ఉత్తమ ఎస్. ఎచ్.ఓ ప్రశంస పత్రం అందజేశారు. అందరూ ఇలాంటి వీధి నిర్వహణ నిర్వహించి మంచి ఫలితాలు తీసుకురావలసిందిగా పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కోడంగల్ వలయ అధికారి ఏ రాములు స్థానిక ఎస్సై రమేష్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి ప్రస్థాన సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



కోటపల్లి సెప్టెంబర్ 27, (మనం న్యూస్): రాష్ట్ర ఆర్థిక మరియు ఆరోగ్య శాఖ మంత్రి, గనులు భూగర్భ మరియు సమాచార శాఖ మాత్యులు ముఖ్య అతిథులు గా తాండూరు శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని విలియం మూన్ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రస్థాన సభకు మండల కేంద్రం నుండి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ప్రగతి ప్రస్థాన సభకు కోటపల్లి మండల నాయకులు ఎంపిటిసి మహేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, నాయకులు పతంగి పాండు, కో ఆప్షన్ హైమద్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనిల్, నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప, మత్స్య శాఖ సహకార సంఘం చైర్మన్ రావిరాల ఆనంద్ యువ నాయకుడు దినేష్ కుమార్ తదితరులు కార్యకర్తలను తాండూర్ పట్టణంలో నిర్వహించిన ప్రగతి ప్రస్థాన సభకు భారీగా తరలించారు.

## బషీరాబాద్ మండలం నుంచి మంత్రుల సభకు బయల్దేరిన గులాబి దళం



బషీరాబాద్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: తాండూరు పట్టణంలో ప్రగతి ప్రస్తాన మంత్రుల సభకు బుధవారం రోజు బషీరాబాద్ మండలం నుంచి గులాబీ దళం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీ నుంచి వచ్చిన వెహికల్ ను కాశింపుర్ చౌరస్తాలో వాహనాలను ఆపి ఒకేసారి తాండూర్ సభకు పంపించడం జరిగింది తుఫాన్లో, మరియు కారులో, ఆటో, బైకుల పైన గులాబీ జెండాలతో భారీ ఎత్తున వాహనాలలో మహిళలు బిఆర్ఎస్ కార్యకర్తలు సభకు బయలుదేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో మారు కెసిఆర్ ప్రభుత్వం ఖాయం

- కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ముందంజ
- కేంద్రం అడ్డుపడుతున్నా అభివృద్దిలో దూసుకుపోతున్నాం
- గ్యారెంటీలు తీర్చలేక చేతులెత్తేసిన కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం
- కోటపల్లి రిజర్వాయర్ ఆధునీకరణకు రూ.40 కోట్లు మంజూరు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో 76% డెలివరీలు
- తాండూరు పట్టణంలో రూ.50 కోట్ల అభివృద్ధి శంకుస్థాపన
- రెండోసారి పైలెట్ ఎమ్మెల్యే కావడం ఖాయం
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



తాండూరు, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం తాండూరులో పర్యటించిన ఆయన రూ.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం స్థానిక విలియం మూన్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రస్థాన సభలో ఆయన



మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం 30 శాతం డెలివరీలు మాత్రమే అయ్యేవని, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 76% డెలివరీలు జరగడం విశేషం అన్నారు. వికారాబాద్, తాండూర్ ప్రాంతంలో రికార్డ్ స్థాయిలో 85% డెలివరీలో జరగడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు, వృద్ధులకు వితంతువులకు, ఇతరులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచలేదని, కెసిఆర్ ప్రభుత్వం రూ. 2000 లకు పైగా పింఛన్లు అందజేస్తుందన్నారు. పక్కనున్న కర్ణాటక రాష్ట్రం కేవలం రూ.800 ల పింఛన్ ఇస్తోందన్నారు. అంగన్వాడి టీచర్లకు కర్ణాటకలో రూ.పదివేల వేతనం, గుజరాత్లో కేవలం రూ.6000 వేతనాలు ఇస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ రూ. 13,650 ఇస్తున్నారన్నారు. వచ్చే నెలలో తెలంగాణకు రానున్న ప్రధాని మోడీని ఇట్టి విషయమై అంగన్వాడీలు ప్రశ్నించాలన్నారు. బిజెపి గవర్నర్ను అడ్డుపెట్టుకొని గలీజ్ పనులు చేస్తోందని ఆరోపించారు. సిపిఎం, సిపిఐ పార్టీలు రెచ్చగొడితే అంగన్వాడీ ఉద్యోగులు తొందరపడరాదని, మీకు ఏ సహాయం చేయాలన్నా సీఎం కేసీఆర్ వల్లే అవుతుందన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి కోరిన విధంగా కోటిపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ. 40 కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే తాండూర్ ఆసుపత్రిలో కొత్తగా సిటీ స్కాన్ తో పాటు, ఎమ్మారై మిషన్లు కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎంపీ రంజిత్ రెడ్డి మాటాడుతూ అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం మోకాలు అడ్డ వేస్తుందని విమర్శించారు. వైద్య కళాశాల విషయంలో కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని, అయితే ప్రస్తుతం కెసిఆర్ నేతృత్వంలో పుష్కలంగా మెడికల్ కాలేజీలు మంజూరయ్యాయి అన్నారు. మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలను మొదలుకొని పట్టణాల వరకు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తండాలు పంచాయతీలుగానుగా మారాయన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో టిఆర్ఎస్కు తిరుగులేదని రాబోయే ఎలక్షన్లలో అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ప్రాంతానికి అడగగానే కోట్లాది రూపాయలను అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం అందజేసింది అన్నారు. కోటపల్లి రిజర్వాయర్ ఆధునికరణకు రూ 38 కోట్లు మంజూరు చేయాలని కోరారు. రూ 50 కోట్లతో తాండూర్ లోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవం చేసినందుకు మంత్రి హరీష్ రావుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తాండూర్ ప్రజలంతా నన్ను ఆశీర్వదించి రెండోసారి ఎమ్మెల్యేను చేయాలని కోరారు. కాంగ్రెస్, బిజెపిలకు ఎమ్మెల్యే అభ్యర్థులు కరువయ్యారని, ఎక్కడి నుండో వచ్చే అభ్యర్థులను తాండూర్ ప్రజలు పాతాళంలోకి తొక్కే యాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్మన్ దీప, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ, భారీ సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు సభకు హాజరయ్యారు.

# మంత్రి హరీష్ రావు ప్రసంగానికి ఆటంకం

- మాట్లాడే క్రమంలోనే అంగన్వాడీల ఆందోళన ప్రసంగం
- మొత్తం అంగన్వాడిలా తిట్టే తిరిగింది..
- ఎర్రజెండా పార్టీలు రెచ్చగొట్టి పంపించారు
- అంగన్వాడీ ఉద్యోగుల నిరసనల నడుమ కొనసాగిన హరీష్ రావు



తాండూరు సెప్టెంబర్ 27, మనం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు వాళ్ల న్యాయమైన డిమాండ్ల కోసం 17 రోజులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసింది. వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన ప్రగతి ప్రస్థాన సభలో అంగన్వాడి కార్యకర్తల నిరసనతో మంత్రి హరీష్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారని అని చెప్పుకోవచ్చు. అసలు సభను ఉద్దేశించి మాట్లాడలేక పోయారు. వివరాల్లోకెళ్తే గత కొన్ని రోజుల నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే ఈ క్రమంలో తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రయత్నంలో వికారాబాద్ జిల్లా తాండూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రి హరీష్ రావు ఎలాగైనా తమ సమస్యల గోడను విన్నవించుకోవాలని అనుకున్నారు ఈ క్రమంలో పోలీసుల కండ్లు కప్పి హరీష్ రావు పాల్గొన్నా ప్రగతి ప్రస్థాన సభలో అంగన్వాడి కార్యకర్తలు నిరసనకు దిగారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతుండగా ఒకేసారి అంగన్వాడి కార్యకర్తలు ఎర్రజెండాలు పైకెత్తి ప్లాకార్డులు పట్టుకొని ఆందోళన చేశారు. ఓ మేర సభ వేదిక పైకి ఎక్కే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు ఇది గమనించిన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీ నాయకులు అంగన్వాడి కార్యకర్తలను రెచ్చ కొడుతున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోని జీతాలు పెంచడం జరిగిందని అన్నారు .అంగన్వాడి కార్యకర్తలు మాత్రం తమ సమస్యలను పరిష్కరించేందుకు పోరాడుతున్నామని అక్కడ నినాదాలు చేశారు దీంతో ఒక్కసారిగా వాతావరణం ఉధృతంగా మారింది. సభ వేదిక పైన ఉన్న మంత్రి హరీష్ రావు అసలు విషయాయాన్ని సభను ఉద్దేశించి అభివృద్ధి విషయాని చెప్పక అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెనుతిరిగి త్వరగా వెళ్లిపోయారు

# వెళ్లిరా గణపయ్యా.. మళ్లీ రావయ్యా

- ఘనంగా గణేష్ నిమజ్జనం
- కన్నులపండువగా శోభాయాత్ర
- అశేష భక్తజనం మధ్య గంగమ్మ ఒడికి చేరిన గౌరీ పుత్రుడు



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): వినాయక చవితి నుంచి నవరాత్రుల పాటు అశేష భక్త జన నీరాజనాలందుకున్న మహా గణపతి బుధవారం నిమజ్జనానికి తరలివెళ్లాడు. వేలాది మంది భక్తుల కీర్తనలు, మేళ తాళాల మధ్యన విశేష పూజలందుకుంటూ.. గౌరీ పుత్రుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. మొట్టమొదటి పూజలందుకునే గణనాథునికి భక్త జనులు కన్నుల పండువగా శోభాయాత్రను నిర్వహించి, ఘనంగా వీడ్కోలు పలికారు. గణనాథుని నిమజ్జనోత్సవ కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శోభాయమానంగా నిర్వహించారు. భారీ ఎత్తున ప్రతిష్టించిన లంబోధరుని విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో నిమజ్జనం జరిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన శోభాయాత్ర, నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కలెక్టర్ బి.గోపి, సిపి సుబ్బారాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, తదితర హిందూ సంఘాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వరసగా తరలివస్తోన్న గణనాథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరున్ని తరలిస్తోన్న రథాల ముందు వివిధ వేషధారణలతో తరలివచ్చిన భక్తుల నృత్యాలు, భక్తి గీతాలు, వివిధ సాంస్కృతిక కార్యక్ర



మాలతో టవర్ సర్కిల్ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వివిధ రూపాల్లో తరలివెళుతున్న గణపతులను దర్శించుకునేందుకు నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. శోభాయాత్ర, నిమజ్జనోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. నిమజ్జన కార్యక్రమం జరిగే ప్రాంతాలైన మానకొండూరు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ వద్ద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. చెరువులు, కెనాల్ వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.



## జీవన్గిలో విగ్నేశ్వరుని లడ్డు 56,101 కైవసం చేసుకున్న పట్లోళ్ల నర్సిరెడ్డి



బషీరాబాద్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో కుర్వ గల్లి వార్డులో విగ్నేశ్వరుని లడ్డు వేలంలో నువ్వా నేనా అన్నట్టు పోటీ తత్వంతో పట్లోళ్ల నర్సిరెడ్డి 56 వేల ఒక వంద రూపాయలకు లడ్డును కైవసం చేసుకోవడం జరిగింది.అదేవిదంగా బీసీ కాలనీలో లడ్డు 40, 100 రూ, గాంధీ చౌక్ దగ్గరా లడ్డు15,501రూ ఆ కాలనీవాసులు కైవసం చేసుకోవడం జరిగింది కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మానించడం జరిగింది.

## రుణమాఫీ ప్రతి రైతుకు అందించండి

- లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం
- ప్రజాసంఘాల నాయకుల డిమాండ్



కోడంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: అన్నధాతలందరికీ ఏకకాలంలో రుణమాఫీ జరగాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రోజు కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం రెవెన్యూ తహసీల్దార్, మరియు బ్యాంకు మేనేజర్ లకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. రుణమాఫీ జరిగిన వారికి వెంటనే పంటరుణాలు అందించాలని, పంటరుణాలు అందించడంలో బ్యాంకు అధికారులు ఆలస్యం చేయడం తగదన్నారు. భూమి పట్టా పాసుపుస్తకాలు కొత్తగా అందుకున్నవారికి కూడా కొత్తగా పంటరుణాలు అందివ్వాల న్నారు. రుణమాఫీ అందరికీ అందడంతో ఆలస్యం జరిగితే జిల్లా, మండల స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ హ క్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొ త్తూరు చంద్రయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనా యక్, లక్ష్మయ్య, డప్పు వెంకటయ్య, చెన్నయ్య, బసయ్య, బాలప్ప, వెంకటయ్య, ఆనందం, నర్సిములు, హన్మయ్య తదితరు లు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): పంచాయ తీరాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పని చేస్తున్న 32మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజరులకు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేట ర్లకు పేస్కేల్, జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సం ఘం తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి చింతల సురేష్, నాగారం ఆపరేటర్ గుంటకండ్ల రాధిక అన్నారు. మహిళ ఉద్యోగులందరికి వేత నలతో కూడిన ప్రసూఇ సెలవులు కల్పించి ఉద్యోగులందరికి ఆరోగ్య బీమా, ఆరోగ్యభద్రత కల్పించాలన్నారు. ఆనంతరం నాగారం ఎంపీపీ కూరం మణివెంకన్నకు సమ్మె నోటీసును అందజేశారు. తమ సమస్యలను తుంగ తుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి తెలిపారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం, జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఏర్పాటులో తొలి మలిదశ ఉద్యమాలలో ప్రముఖ ప్రాత వహించి చురుగ్గా పాల్గొన్న సందర్భాలలో తన మంత్రి పదవులు గాని తునప్రాయంగా వదిలేసిన మహనేత, ప్రత్యేక తెలంగాణ కోసం తన చివరి తుదిశ్వాస వరకు పోరాటం చేసిన మహనీయుడు బహుజన నాయకుడు స్ఫూర్తి ప్రధాత అన్నారు. స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలని, జిల్లా హెచ్ క్వార్టర్‌లో వారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోవిందరావు, ముశ్యం సత్యనారాయణ, కొండా లింగారావు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, కోటేశ్వర్‌రావు, మల్లేష్, రామయ్య, రామకృష్ణ, శంభయ్య, వెంకటేశ్వర్లు, పులిపాటి ప్రసాద్, చందు, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, బ్రహ్మాచారి, అర్చనదేవి, జెనిగల శ్రీనివాస్, చేపూరి నర్సింహచారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఇండియన్ స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి



గరిడేపల్లి, సెప్టెంబర్ 27, మనం న్యూస్: ఇండియన్ స్వచ్ఛత లీగ్ -2.0 భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇండియన్ స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వనజ మాట్లాడుతూ. స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్, మోయినుద్దిన్, ఎంపీటీసీ ఇసాక్, వీటినాయక్, పంచాయితీ కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, రావుల వెంకన్నగౌడ్, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, శాంత, రమణ, అంజమ్మ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని ఎస్సీకాలని వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాతలుగా మీసాల కలమ్మ లింగయ్యలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మీసాల రమణ దేవయ్యలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ యగడి మురళి, వీరస్వామి, అంతయ్య, నకిరేకంటి వెంకన్న, నకిరేకంటి ప్రభాకర్, సైదులు, గౌతమి, గోపి, విజయ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల వ్యాపారుల పొట్ట కొట్టాలని చూసిన నాయకులు

- నేడు కనుమరుగయ్యారు
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ నిర్మాణంతో నా జన్మధన్యమైంది
- 2018 లో నేను ఎంఎల్ఏ కాకపోయుంటే మీరు ఆగమయ్యేటోళ్ళు





భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27, (మనంప్రతినిధి): 2018 ఎన్నికలలో నేను కొత్తగూడెం ఎంఎల్ఏగా కాకపోయుంటే, ఈ రోజు రైతు మార్కెట్, కూరగాయల మార్కెట్ ఆగమయ్యేవి. మీరందరూ చెట్టుకొకరు, పుట్టకొకరు అయివుండేవారు. ఇక్కడ మార్కెట్ ను తొలగించాలని, ఇక్కడ ఎప్పటినుండో వ్యాపారం చేసుకొంటున్న కటిక బీదవారైన వ్యాపారస్తుల పొట్టలు కొట్టాలని చూసిన వారు, మీ శాపంతో కనుమరుగయ్యారని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు మార్కెట్ వ్యాపారులనుద్దేశించి మాట్లాడారు. బుధవారం కొత్తగూడెంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మరియు కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో వనమా మాట్లాడుతూ, 2018లో ఎన్నికల ముందు వ్యాపారులు ఎంతో ఆవేదనతో, కన్నీళ్ళతో నన్ను వేడుకొన్నారు.నేను ఆన్నాడే చెప్పాను, నేను మీ అందరి మద్దతుతో ఎంఎల్ఏగా గెలుస్తానని, నా బొందిలో ప్రాణం ఉండగా, ఇక్కడనుండి మిమ్ములను ఎవరూ కదిలించలేరని శపదం చేశానని వనమా గుర్తు చేశారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారమే ఆనాటి నుండి ఈనాటి వరకు, మార్కెట్లో వ్యాపారులకు అండగా వున్నానని, ఇకపై కూడా ఉంటానని వనమా హామీనిచ్చారు. ఎవరైతే మీకోసం శ్రమిస్తారో, ఎవరైతే మాట నిలుపుకుంటారో, వారిని గుండెల్లో పెట్టుకోండని వనమా వ్యాపారస్తులను కోరారు.తాను 18 సంవత్సరాలు సర్పంచుగా, 4 సార్లు ఎంఎల్ఏగా, మంత్రిగా ఉన్నానంటే మీ అందరి ఆధారాభిమానాలేనని వనమా తెలిపారు.కెసిఆర్ కెటిఆర్ అండదండలతో ముందుకు పోతున్నానని, ఎన్ని నిధులు కావాలన్నా తానున్నానని సిఎం కెసిఆర్ హామీనిచ్చారని,ఎంతోమంది కుట్రలు చేసి, నాకు టికెట్ రాదనీ గోబెల్స్ ప్రచారాలు చేసారని, వారి ఆశలు తలక్రిందులయ్యేవిధంగా, కె సి అర్ అనేక సర్వేలు చేసి, మరల నాకే బిఆర్ఎస్ టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు.

### ఆటుపోట్లకు వెరవను

40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, కొత్తగూడెం తన జన్మభూమి, పుణ్యభూమి, కర్మభూమని ప్రజల దీవెనలతో పనిచేస్తున్నానని, దేశానికే ఆదర్శమైన పధకాలను, పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని వనమా పేర్కొన్నారు.తాను కొత్తగూడెం ఎంఎల్ఏగా వుండి కొత్తగూడెం రూపురేఖలను మార్చానని గర్వంగా చెప్పుకుంటున్నానని, కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలకు కిన్నెరసాని జలాలను తీసుకువచ్చానని, కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నానని, కొద్ది రోజుల క్రితం 8 వందల మందికి ఇండ్ల స్థలాలను పంపిణీ చేసానని, అర్హులైన మిగిలిపోయిన పేద, మధ్యతరగతి కటుంబాలకు కొత్తగూడెం క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేస్తానని, అదనంగా ఎస్ ఆర్ టి నగర్, మాయాబజార్, వనమా నగర్ కాలనీ వాసులకు కొత్తగూడెంలో ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తానని వనమా హామీనిచ్చారు. పాత కొత్తగూడెం పెనుబల్లి వద్ద హైలెవల్ బ్రిడ్జి శంకుస్థాపన చేస్తానని ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కౌన్సిలర్లు రావి మమత, కోలాపురి ధర్మరాజు, రుక్మాగధర్ బండారి, పరమేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎంఎ రజాక్, భీమా శ్రీధర్, రావి రాంబాబు, కంబంపాటి దుర్గాప్రసాద్, యూసుఫ్, మసూద్, ఎం.మోహన్ రావు, వెంకటేశ్వర్లు, మాన్ సింగ్, ఖాజా, బొంకూరి పరమేష్, పురుషోత్తం, కొ-ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బి. శ్రీను, హైమత్, అత్తులూరి ఉమ, ఎంపిటిసి మూడ్ గణేష్, శోభన్, సత్యనారాయణ (సంపు), మరియు మున్సిపల్ కమీషనర్ రఘు, టిపిఓ ప్రభాకర్, డిఇ రవి, ఎఇ, మున్సిపల్ సిబ్బంది, మార్కెట్ యార్డు అధ్యక్షులు నరసింహారావు, కమిటీ సభ్యులు, రైతు బజార్ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, వ్యాపారస్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై ఎన్ఎస్‌యూఐ నిరంతర పోరాటం

- ఎన్ఎస్‌యూఐ ఓయూ జనరల్ సెక్రటరీ వినోద్



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగంలో సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉస్మాని యాయూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ జనరల్ సెక్రటరీ ఎరుకల వినోద్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాటాడుతూ... కేజీటూ పీజీ విద్య అచరణలో అమలు కావడం లేదని కళాశాల యూ నివర్సిటీలలో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్ యూఐ ఓయూ జనరల్ సెక్రటరీగా తన నియమకానికి సహకరించిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి, మధుయాష్కీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గ్రీన్ ఆడిట్ సర్టిఫికెట్



భద్రాచలం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం, 2022-23 సంవత్సరంకు అత్యుత్తమ అ+ గ్రీన్ ఆడిట్ సర్టిఫి కేట్ను సాధించినట్లు ప్రిన్సిపాల్ డి. భద్రయ్య తెలిపారు. ఈ విశేషమైన సాఫల్యం పర్యావరణ సుస్థిరత కళాశాల వనరుల బాధ్యతాయుతమైన సారథ్యం పట్ల తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, ఈ విజయం పర్యావరణాన్ని పరిరక్షించడంలో తమ కళాశాల నిబద్ధతను ప్రదర్శించడ మే కాకుండా, ఈ ప్రాంతంలోని ఇతర విద్యాసంస్థలకు స్ఫూర్తిదాయకమై న ఉదాహరణగా నిలిచిందని అన్నారు. ఇంధన సంరక్షణ, వ్యర్థాల తగ్గింపుజీవ వైవిధ్యం వంటి పర్యావరణ అనుకూల పద్ధతులను అమలు చే యడం, కార్బన్ పాదముద్రను తగ్గించడంలో కాలేజీ మంచి స్కోర్ సా,ధించిందన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆడిట్ కన్వీనర్, వృక్ష శాస్త్ర అధ్యా పకుడు యస్.శ్యామ్ ప్రసాద్‌ను ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, వీరన్న, కామేశ్వరరావు, సమీరా, శ్రీను, వెంకటేశ్వర రావు. పాల్గోన్నారు.

## మున్సిపాలిటీకి 20 కోట్లు మంజూరు పట్ల బిఆర్ఎస్ శ్రేణుల హర్షం




మణుగూరు, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మణుగూరు మున్సిపాలిటీ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టుకు 20 కోట్ల మంజూరు చేసినందుకు బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో జడ్పిటిసి పోశం నరసింహారావు, బిఆర్ఎస్ మణుగూరు టౌన్ అధ్యక్షులు అడపా అప్పారావు, ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి నవీన్ మాట్లాడుతూ 2009లో మణుగూరు మున్సిపాలిటీలో ఉన్న అన్ని వార్డులకు బస్తీలకు మంచినీటి సదుపాయం కోసం మున్సిపాలిటీలో మంచినీటి సౌకర్యాలకు ఇంటింటికి నల్ల ఇవ్వాలని సంకల్పంతో 35 కోట్ల నిధులు కేటాయించారని, వాటిలో 20 కోట్లు నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించారని తెలిపారు. వీటితో ఓవర్ హెడ్ ట్యాంకులు నీటిని శుద్ధి చేసే పనులు పూర్తి చేశారన్నారు. మంచినీళ్లను శుద్ధి చేసి కొన్ని గ్రామాలకు బస్తీలకు నిధులు సరిపోక పూర్తిస్థాయిలో మంచినీటి సౌకర్యం కల్పించలేదన్నారు. 2014లో గెలిచిన నాటి ఎంఎల్ఏ ప్రజలకు మంచినీళ్లు ఇవ్వాలనే కనీస అవగాహన లేక కనీసం నిధులు తీసుకు రాలేదన్నారు. ఆ పనులను మళ్లీ 2018 వరకు నీళ్లు ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు. 2018లో మళ్లీ రేగా కాంతారావు గెలిచిన తర్వాత మునిసిపాలిటీలో పెండింగ్ లో ఉన్న అన్ని బస్తీలకు ఐదు కోట్ల నిధులు ఒకసారి తీసుకువస్తే సరిపోలేదన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు మంత్రి కేటీఆర్ ద్వారా 20 కోట్ల నిధులు పూర్తిగా తీసుకువచ్చి మున్సిపాలిటీలోని ప్రతి ఒక్క ఇంటికి శుద్ధి చేసిన నీళ్లను ఇచ్చిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావుకి, కెసిఆర్‌కి, కేటీఆర్‌కి మణుగూరు మున్సిపాలిటీ ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మణుగూరు మున్సిపాలిటీ నీటి సమస్యను అ నేక సంవత్సరాలుగా పట్టించుకోని నాయకులకు ఈసారి తగిన గుణపా ఠం చెప్పాలని, ఇంత పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావుకి, బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ బాబ్జాని, పిఎ సిఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, రైతు సమితి అధ్యక్షులు రామసాని వెంకటరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ఈరెల్లి అచ్చయ్య, మణుగూరు టౌన్ యూత వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్, మహిళ అధ్యక్షురాలు తుంగల చంద్రకళ, యూత్ నాయకులు బోయిల్ల రాజు, బర్ల సురేష్, సోషల్ మీడియా వారియర్స్ గుంటక ఏశావ్, డేగల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

- పీఏసీఎస్ డైరెక్టర్ దేవరం మల్లీశ్వరి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని పీఏసీఎస్ డైరెక్టర్ దేవరం మల్లీశ్వరి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో రైతులతో కలిసి బుధవారం ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటిపోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పులిచింతల అంజిరెడ్డి, పశ్యవ వెంకట్‌రెడ్డి, చెన్నగాని సైదులు, ఆరవింద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జానయ్య, సత్యనారాయణరెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రవి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కిట్ అందజేత



తిరుమలగిరి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెలిశాల గ్రామానికి చెందిన షేక్ బీబీకి డాక్టర్ మల్లెల వందన కేసీఆర్ కిట్‌ను బుధవారం అందజేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచితంగా ప్రసవం అయితే కేసీఆర్ కిట్ అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుప త్రులలో సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్య క్రమంలో సీహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వ రూపకుమారి, స్టాఫ్‌నర్సు నర్సిహ్మారెడ్డి, నవకాంత్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా

### షెడ్యూల్ విడుదల

మంచిర్యాల, సెప్టెంబర్ 27, (మనం న్యూస్ ): సింగరేణిలో ఎన్నికల నగారా మోగింది. హైదరాబాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సింగరేణిలోని గుర్తింపు సంఘాలతో జరిగిన చర్చల్లో గుర్తింపు సంఘం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, డిప్యూటీ ఆర్ఎల్సి డి.శ్రీనివాసులు ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎన్నికలు జరిగే తేదీలతో షెడ్యూల్ విడుదల చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో పాల్గొనడానికి రెండు సంఘాలు మినహా మిగతా 12 సంఘాలు వాయిదాకు మొగ్గు చూపాయి. అయితే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల తేదీలను ఖరారు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించనున్నారు. ప్రస్తుతం విడుదల చేసిన ఎన్నిక షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 28న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నెల30న ఓటర్ల లిస్టులను అన్ని సంఘాలకు అందజేయనున్నారు. అక్టోబర్ 3న ఓటరు లిస్టు లపై ఏమైనా అభ్యం తరాలు ఉంటే రిటర్నింగ్ ఆఫీసర్ కు చెప్పవచ్చు. సంఘాలు లేవనెత్తిన అభ్యంతరాలపై 4న రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని ప్రకటిస్తారు. ఐదవ తేదీన ఫైనల్ ఓటర్ లిస్టు డిస్‌ప్లే చేయనున్నారు. అక్టోబర్ 6 న ఉదయం 10 గంటల నుంచి హైదరాబాద్ లోని డిప్యూటీ ఆర్ఎల్‌సి కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించనున్నారు. 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు సమర్పించే అవకాశం కల్పించారు. అనంతరం 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, పదవ తేదీన స్క్రూటినీ, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పోటీలో ఉన్న సంఘాల చివరి జాబితాను ప్రకటిస్తారు. ఎన్నికలు జరిగిన 28వ తేదీనే సాయంత్రం 7 నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు.

## మహాత్మ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



పెద్దవంగర, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మండలంలోని వడ్డకొత్తపల్లి మహాత్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాన్ని యూత్ అధ్యక్షులు బొల్లు గణేష్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు గణపతి తీర్థప్రసాదాలను భక్తులకు వడ్డించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు గణేష్, యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని, అందులో భాగంగానే అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం ఎంతో శుభదాయకమని, ఆ దేవుడు భక్తులందరికీ అష్టైశ్వర్యాలు కలగజేయాలని కోరుకున్నారు, ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు యూత్ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, ముత్తినేని విజయమ్మ, యూత్ సభ్యులు ముత్తినేని రాకేష్, సింగిటకు సాయి, పాక సందీప్, శివారపు శివకుమార్, మేకల రామ్ లక్ష్మణ్, పల్లె సతీష్, యాకస్వామి, చరణ్,, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి కవితకు వినతి పత్రం అందజేత



మంచిర్యాల, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): సింగరేణి రిటైర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘం (టి.బి.జి.కెఎస్) గౌరవఅధ్యక్షురాలు, బి.ఆర్.ఎస్ ఎం.ఎల్.సి కవితను ఆమె నివాసంలో కలసి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.సి. రెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపెల్లి బాబు రావు, ఆళవందార్ వేణు మాధవ్ మరియు అధికారుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి జె.వి.దత్తాత్రేయులు కలసి వినతి పత్రం సమర్పించారు. విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెరుగుదల కు సహకరించాలని, సింగరేణి సంస్థ లాభాల వాటలో10 శాతం విశ్రాంత ఉద్యోగులకు కూడ చెల్లించాలని ,ఓ.ఎన్. జి.సి అమలు పరుస్తున్న నగదు పథకాన్ని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కు కూడా ప్రవేశపెట్టాలని వారు కోరారు .వీరితో పాటు కవితన్ కలిసిన వారిలో సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘం (టి.బి.జి.కెఎస్) ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, కేంగర్ల మల్లయ్య ,ఎస్.అన్నయ్యలు ఉన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి కే.సి.ఆర్ .దృష్టికి తీసుకెళ్ళి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో పద్మశాలి సంఘం సభ్యులు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు వనం సత్యనారాయణ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని, ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కర్యదర్శి అడేపు తిరుపతి, ఉపాధ్యక్షులు అక్కెపెల్లి సమ్మయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యులు వెంకటస్వామి,సంయుక్త కార్యదర్శి వేముల అశోక్, సభ్యులు గాజుల రాజేష్ కన్న, పరికిపండ్ల రాజు, చిదురాల రాజు, నులిగొండ సత్యం, గోరంట్ల దేవేందర్, గాజంగి సంతో ష్, బొద్దుల శ్రీను, కోక్కుల వీరాస్వామి పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని ఎల్లమ్మ జంక్షన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్రోద్యమ సాధనలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ చేసిన కషి, నిస్వార్ధ సేవలను వారు స్మరించుకున్నారు .ఈ కార్యక్రమంలోజిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు

- బిఎమ్మెస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జి లక్ష్మారెడ్డి



మంచిర్యాల, సెప్టెంబర్ 27 (మనం న్యూస్ ): రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెరుగుదలకు మొదటి అడుగు పడిందని బిఎమ్మెస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మా రెడ్డి తెలిపారు. బుధవారం ఢిల్లీలో జరిగిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సమావేశంలో కనీస పెన్షన్ ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో అమలు చేస్తున్న విధంగా వెయ్యి రూపాయలు పెంచాలని నిర్ణయం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం వల్ల బొగ్గు గని కార్మికుల ఎనిమిదవ వేతన ఒప్పందం వరకు రిటైర్డ్ అయ్యి ఉండి తక్కువ పెన్షన్ పొందుతున్న మాజీ కార్మికులకు లాభం చెకూరనుందని పేర్కొన్నారు. వెయ్యి కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వాలని బిఎంఎస్ కోరిందని కానీ మొత్తం పెన్షన్ ఫండ్ పథకం ప్రస్తుతం నష్టాల్లో ఉన్నందున ప్రస్తుతం వెయ్యి వరకే పెంచి చూద్దామని బోర్డు చైర్మన్ తెలిపారన్నారు. పెరిగిన వెయ్యి రూపాయల పెన్షన్ ఏ తేదీ నుంచి అమలు చేయాలనేది త్వరలో నిర్ణయించనున్నట్లు తెలిపారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజి

- తెలంగాణ గర్వించే బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ స్వాతంత్ర్య సమయయోధుడు, బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండలక్ష్మణ్ బాపూజి సేవలు స్మరించుకుంటు ఆయన సేవలను భావితరాలకు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉజ్వల పార్కు ఎక్స్ రోడ్డు వద్ద ఆయన విగ్రహనికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించదగ్గ గోప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం గోప్ప విషయమని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులను



స్మరించుంటు కొండాలక్ష్మణ్ బాపూజి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ గర్వించదగ్గ గొప్పవ్యక్తి, పదవులు ముఖ్యంకాదు తెలంగాణ ఆవిర్భావమే ముఖ్యమని, నా కొసం కాదు రేపటి భావితరం గోప్పగా జీవించాలని మంత్రి పదవిని తృణపాయంగా వదులుకున్న మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజి అని అన్నారు. ఆయనకు సముచిత గౌరవాన్ని అందించేదిశగా జిల్లా కేంద్రంలో జిల్లా ముఖద్వారం ప్రారంభంలోని చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాః బి. గోపి, నగర మేయర్ వై. సునీల్ రావు, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, డిప్యూటి మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు,జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చేనేత జౌళీ శాఖ ఏడి సంపత్, సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అధ్యక్షులు మెతకు సత్యం, కార్పొరేటర్లు ఐలందర్ యాదవ్, ఎడ్ల అశోక్, ఎల్.స్వప్న వేణు, కాశెట్టి శ్రీనివాస్, పద్మశాలి రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వర్గం మల్లేశం, బిసి సంఘ నాయకులుపి. సత్యనారాయణ, గడ్డం శ్రీరాములు, రుద్రరాజు, వేముల చంద్రశేఖర్, నరసయ్య, గున్నాల రమేష్, ఏ భూమయ్య, గడ్డం వెంకటేశం, దీకొండ లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, తాడిచర్ల రాజు, పి. శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు లక్ష్మణ్ బాపూజీ

- కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్‌తో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో జన్మించారని, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో పాలు పంచుకోవడంతో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. న్యాయవాదిగా తన సేవలను బలహీన వర్గాల ప్రజల కోసం అందించారని, శాసనసభ్యునిగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా ఎనలేని సేవలు అందించాలని, చేనేత కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించాలని, 1969లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన మంత్రి పదవిని త్యాగం చేశారని, 2009-12 వరకు సాగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. మహనీయులు చూపిన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం, ఆత్మగౌరవ భవనం ఏర్పాటు కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బి. సి. బంధు పథకం మొదటి విడతలో లబ్దిదారులకు అందించడం జరిగిందని, దశలవారీగా అర్హత గల అభ్యర్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, అధ్యక్షులు గాదాసు బాపు, వివిధ వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాను స్పష్టంగా రూపొందించాలి

- ఓటరు జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొర పాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని కార్మిక శాఖ కమిషనర్, ఓటరు జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి. రాహుల్, సబావత్ మోతిలాల్ లతో కలిసి జూలై 15 నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించాలన్నారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులు, ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈనెల 28వ తేదీన పరిష్కరించి అక్టోబర్ 1వ తేదీన తుది ప్రచురణ కొరకు భారత ఎన్నికల సంఘం అనుమతి పొందాలని, అక్టోబర్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించాలని తెలిపారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లను జాబితాలో ప్రత్యేక మార్కింగ్ ద్వారా గుర్తించాలని, పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎపిక్ కార్డుల ప్రింటింగ్, కాల్ సెంటర్ 1950 నిర్వహణపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి జాడి రాజేశ్వర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, చెన్నూర్ రిటర్నింగ్ అధికారి దత్తు, ఎన్నికల తహసిల్దార్లు సునీల్ దేశ్ పాండే, శ్రీనివాస్, చెన్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లి తహసిల్దార్లు, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్దిదారులకు ఆధార్ లింకేజి తిప్పలు

- మీ సేవ కేంద్రానికి పరుగో పరుగు ..
- ఒకటే కౌంటర్ లో సేవలతో ఇబ్బందులు



మంచిర్యాల, సెప్టెంబర్27, (మనం న్యూస్): రేషన్ కార్డు ద్వారా స రుకుల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభు త్వం కే.వై.సి.ప్రక్రియను చేపట్టింది.కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బాగానే ఉ న్నా రేషన్ కార్డు లబ్దిదారులకు ఆధార్ లింకేజి సమస్య ముప్పు తిప్పలు పెడుతోంది . కే.వై.సి.ప్రక్రియకు ఆధార లింకేజి చేసుకోవాలని సూచనలు స్పష్టంగా ఉండటంతో రేషన్ డీలర్లు కే.వై.సి.ప్రక్రియను చేసుకుని రమ్మని చెబుతున్నారు. కుటుంబ సభ్యుల అందరి కార్డులు లింకేజి విజయవంతం కావడం లేదు. ఆధార్ కార్డులలో చిన్న చిన్న సమస్యలు ఉండటం కార ణంగా కే.వై.సి ప్రక్రియ పూర్తి కాక లబ్దిదారులు ఆందోళనలకు గురి అవు తున్నారు. మంచిర్యాల పట్టణంలో ఒక్కటే మీ సేవ కేంద్రం మున్సిపల్ కార్యాలయంలో ఉన్నది. అక్కడికి లబ్దిదారులు పరుగులు పెడుతున్నారు. ఇక్కడ ఒక్కటే కౌంటర్‌లో నమోదు ప్రక్రియ చేపట్టడంతోఇక్కడికి వచ్చి స్తున్న ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రతి రోజు అక్కడి మీ సేవ సిబ్బంది కేవలం 50 నుంచి 60 మంది వరకు మాత్రేమే టోకెన్లు ఇ చ్చి నమోదు చేస్తుండటంతో అక్కడికి వచ్చిన మిగిలిన వారు వెనుదిరి గి పోతున్నారు. గొడవలకు కూడ జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఒక్క టే కౌంటర్ ద్వారా సేవలు అందించడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత సమస్య తీవ్రత దృష్ట్యా మరికొన్ని నమోదు ప్రక్రి య కౌంటర్ లను ఏర్పాటు చేయాలని ప్రజలు జిల్లా కలెక్టర్‌ను, సంబదిత అధికారులను కోరుతున్నారు.

## ఇటుకల మాటున గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

- రూ.93లక్షల గంజాయి స్వాధీనం
- రామగుండం సిపి రెమా రాజేశ్వరి



నస్పూర్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): సిమెంట్ ఇటుకల చాటున గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు రామగుండం సిపి రెమా రాజేశ్వరి తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం, మల్కాన్ గిరి జిల్లా, చితాపరి గ్రామానికి చెందిన చిత్రాసేన్ క్రిసాని, జగబందు క్రిసాని అనే అన్నదమ్ములు ఒడిశా నుండి మహారాష్ట్రకు గంజాయి తరలించే వారని పేర్కొన్నారు. ఈ నెల 22న రవాణా చేస్తున్న క్రమంలో రాత్రి జీఎం ఆఫీసు దగ్గర నేషనల్ హైవే పక్కన టైరు పంక్చర్ కావడంతో ట్రాక్టర్ ను అక్కడే వదిలి వెళ్లినట్లు తెలిపారు. 23న పెట్రోలింగ్ చేస్తున్న శ్రీరాంపూర్ ఎస్ఐ ట్రాక్టర్ వద్ద ఎవరు లేకపోవడంతో సిబ్బందితో పోలీస్ స్టేషన్ కు తరలించారని ట్రాక్టర్ కోసం ఎవరు రాకపోవడంతో అనుమానంతో 25న తనిఖీ చేయగా సిమెంట్ ఇటుకల కింద టేపు చుట్టి ఉంచిన 93 (465కిలోలు) గంజాయి ప్యాకెట్లు కనిపించాయని తెలిపారు. అనంతరం గెజిటెడ్ ఆఫీసర్ సమక్షంలో పంచనామా నిర్వహించామన్నారు. గంజాయి విలువ 93లక్షలు ఉంటుందని తెలిపారు. ఒడిశా నుండి మహారాష్ట్రకు తెలంగాణ మీదుగా రవాణా చేస్తున్నారని, గంజాయి అక్రమా రవాణాలో ముఖ్యులు ఈశ్వర్, గురులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ ఆఫీసర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, జైపూర్ ఎసిపి మోహన్, శ్రీరాంపూర్ సిఐ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతోన్న ఆశ వర్కర్ల ఆందోళన

- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మె బుధవారం మూడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంపైన ప్రమాణం చేసి పదవులు నిర్వహిస్తోన్న పాలకుల కళ్లు తెరిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఆశావర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మెకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, నాయకులు పత్తిపాక సురేష్, మిట్టపెల్లి రాజమల్లు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం నాయకులు జయశీల, భాగ్యలక్ష్మి, కస్తూరి, లావణ్య, గాయత్రి, శాంత, లత, హెప్సి, రుచిత, స్వప్న, లక్ష్మి, వనిత, పద్మ, రజిత, పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజి

• మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, సెప్టెంబర్ 27, (మనం ప్రతినిధి): తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి సేవలు స్మరించుకుంటు ఆయన సేవలను భావితరాలకు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఐ.డి.ఓ.సి.లోని స్టేట్ ఛాంబర్ లో ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించదగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులను స్మరించుంటు కొండాలక్ష్మణ్ బాపూజి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య ల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ గర్వించదగ్గ గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ అని, పదవులు శాశ్వతం కాదని తెలంగాణ ఆవిర్భావమే ముఖ్యమని, నా కోసం కాదు రేపటి భావితరం గొప్పగా జీవించాలని మంత్రి పదవిని తృణపాయంగా వదులుకున్న మహోన్నత మైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజి అని కొనియాడారు. 91ఎళ్ల వయస్సులో కూడ తీవ్రమైన చలిలో డిల్లీలో తెలంగాణ ఆవిర్భావం కొరకు కొండాలక్ష్మణ్ బాపూజి పోరాటం చేయడం జరిగిందని మంత్రి గుర్తుచేసారు. మలి దశ ఉద్యమంలో కూడా ఆయన పాల్గొని, తెలంగాణ ఆవిర్భావాన్ని కూడా చూడకుండానే స్వర్గస్తులయ్యి చిరస్మరణీయంగా నిలిచారన్నారు. తెలంగాణ ఆవిర్భావం కొరకు విరోచితంగా కృషిచేసిన ఆయనకు సముచిత గౌరవాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పి చైర్మన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ పాల్వాయి



రామ్మోహన్ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి నరసింహ స్వామి, కార్పొరేటర్లు మార్నేని వెంకన్న, బిసి సంఘ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్ క్రింద కాంట్రాక్టు ప్రతిపాదికన అర్హులకు ఉద్యోగావకాశం

మహబూబాబాద్, సెప్టెంబర్.27 (మనం ప్రతినిధి): తెలంగాణ డయాగ్నోస్టిక్ టి. హబ్. నందు ఖాళీగా యున్నటువంటి మైక్రో బయాలజిస్ట్, ఫార్మసిస్ట్ పోస్టులకు నేషనల్ హెల్త్ మిషన్ క్రింద కాంట్రాక్టు ప్రతిపాదికన మైక్రోబయాలజిస్ట్, ఫార్మసిస్ట్ ఒక్కొక్క పోస్టు నకు యం.డి. (మైక్రోబయాలజీ), బి. ఫార్మసీ / డి ఫార్మసీ అర్హతలుకలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు గవర్నమెంట్ హాస్పటల్ సూపరిండెంట్ డా. శ్రీనివాసరావు బుధవారంనాడు ప్రకటనల ద్వారా తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 10.10 2023న ఉదయం 11.00 గంటలకు తమ సర్టిఫికెట్ కాపీలతో వాక్-ఇన్ ఇంటర్వ్యూకు సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్, కార్యాలయమునందు హాజరు కాగలరని పేర్కొన్నారు. సెలక్టు అయిన మైక్రోబయాలజీస్టుకు లక్ష రూపాయలు ఫార్మసిస్టుకు 17వేల రూపాయలు నెలవారి వేతనం ఇవ్వడం జరుగుతుంది తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



తొర్రూరు, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మహోన్నతుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు. పద్మశాలి సంఘం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. విశ్రాంతిభవనంలో నిర్వహించిన సమావేశంలో బుధారపు శ్రీనివాస అధ్యక్షతన జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, చైర్మన్ రామచంద్రయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జీవితాంతం అవిశ్రాంత పోరాటం సాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాస్వామ్యవాదిగా, ఉద్యమకారుడిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూనే చాకలి ఐలమ్మతో సహా పలువురు ఉద్యమకారులకు న్యాయవాదిగా సేవలందించారని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధనకు, సహకార రంగాల పటిష్టతకు ఆయన చేసిన కృషిని అందరూ స్మరించుకోవాలన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఈ ప్రాంత గౌరవాన్ని నిలబెట్టిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకోవడంతోపాటు చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని అదే విలువలను జీవితాంతం పాటించారన్నారు. ఈ కార్యక్రమంలో దళితరత్న గుండాల నర్సయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ కన్వీనర్ గడ్డం ఈశ్వర్, జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి పెండెం రమేష్, జిల్లా పోపా అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత పద్మశాలి అధ్యక్షుడు వన్నాల సాగర్ కోట వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కూరపాటి సోమయ్య, కందగట్ల సోమశేఖర్, చిట్యాల శంకర్, దుస్స వీరన్న, సాదుల రాజశేఖర్, రాపోలు ప్రభాకర్, బైరు లక్ష్మీనారాయణ వంగ అమరేందర్ అంకం సురేష్ చిట్యాల శంకర్ చందరాజు, వీరయ్య రాపోలు ప్రభాకర్ మార్గం ఉపేందర్ పెండం ప్రేమ్ కుమార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే వికలాంగ బందు ప్రకటించాలి




కురవి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): కురవి మండల యం.పి.డి.ఓని కలిసి వికలాంగుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. వికలాంగులు హక్కులు జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా మాట్లాడుతూ వికలాంగులు ఆర్థికంగా, సామాజిక, మరియు రాజకీయంగా వెనకబడి ఉన్నారని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయుట కోసం బి.సి బందు, దళిత బందు తరహాలో వికలాంగ బందు ప్రకటించి ఆదుకోవాలని కోరారు. అదే విధంగా గృహలక్ష్మి పథకాలలో 5% రిజర్వేషన్ చట్టంలో ఉన్నప్పటికీ అమలులో నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సక్రమంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముత్తినేని సీతారామయ్య బత్తిన వెంకన్న ఇర్రి యాకయ్య కర్నాటి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

• ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో దివ్యాంగులకు ఉచితంగా అవయవాలు, ట్రైసైకిళ్లను, పంపిణీ చేశారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులను పట్టించుకున్న నాధుడు లేడు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన తర్వాత దివ్యాంగులకు 4 016 పెన్షన్ ఇచ్చి, వారికి సముచిత స్థానం కల్పించిన ఘనత కేసీఆర్దే అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు స్వరాష్ట్రం కోసం పరితపించిన తొలి తరం ఉద్యమకారుడు న్యాయవాది లక్ష్మణ్ బాపూజీ



అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ రాజకీయాలకు వన్నెతెచ్చిన ఘనత వీరిదేనన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి యువతీ, యువకులు, ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు. కే మహేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ రాజు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుగులోతు సింధూరకుమారి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్తు శారద రవీందర్, వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే గుర్తింపు

• కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, సెప్టెంబర్ 27, (మనం ప్ర తినిధి): పోస్టల్ శాఖ కార్యకలాపాలు పెంచుకు నేందుకు బ్యాంకింగ్ ప్రై వేట్ సెక్టార్స్‌తో పాటు కొరియర్ సర్వీసుల కంటే దీటుగా సేవలను వి స్తరింప చేసుకొని ప్ర జలకు అందుబాటులో ఉన్న ప్పుడే గుర్తింపు ల భిస్తుం దని జిల్లా కలెక్ట ర్ శశాంక స్పష్టం చేశారు. బుధ వారం ఐడిఓ సిలోని క లెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ శాఖ వారి డాకు కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కు రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు అనంతరం పోస్టల్ కార్యకలాపాలపై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వంలో తపాల శాఖ కూడా ఒక భాగమేనని అందుకే నేటికీ తన స్థానం పదిలపరుచుకున్నది అన్నారు.ప్రభుత్వ కార్యకలాపాల్లో తన వంతు సహకారాన్ని అందిస్తూ జిల్లాలో ఉన్న 1 లక్ష,17 వేల ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు అందిస్తూ ఉందని అదేవిధంగా ఓటర్ గుర్తింపు కార్డులను కూడా వేల సంఖ్యలో పంపిణీ చేస్తూ సేవలందిస్తున్నది అన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా సేవలందించడం అభినందించదగిన విషయమని అన్నారు.తపాల శాఖ ప్రైవేటు సేవా సంస్థలకు దీటుగా పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ తెలియజేశారు.తపాల శాఖలో ఉత్తమ సేవలందించిన ఐదుగురు ఉద్యోగులకు మెమెంటోస్ అందించి అభినందించారు.ఈ సమావేశంలో వరంగల్ అధికారి నరసింహస్వామి జిల్లా అధికారులు సంపత్ నాయక్ సైదా నాయక్ పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి దోహదపడనున్న పర్యాటక రంగం

• కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, సెప్టెంబర్ 27, (మనం ప్రతినిధి): పర్యాటక ప్రాంతాల సందర్శన మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని ఆరోగ్యపరంగా ఉత్తేజితులను చేస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెప్టెంబర్ 27ను పురస్కరించుకొని మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు పర్యాటక రంగంపైజిల్లా విద్యాశాఖ జిల్లా యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పోటీ పరీక్షలను నిర్వహించారు.జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల వనరులు పుష్కలంగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవడంలోనే వెనుకబడి ఉన్నామన్నారు.బయ్యారం పెద్ద చెరువు గూడూరు భీముని పాదం అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న గుంజేడు ముసలమ్మ కొత్తగూడ మండలంలో వెలసిన పూనుగొండ్ల పడిగిద్ద రాజు దేవాలయం గంగారంలో ఉన్న ఏడు బావుల జలపాతం , ఏజెన్సీ ప్రాంతాల ప్రకృతి రమణీయత కురవి మండలంలోని కందికొండ దేవాలయం మాటేడు కాకతీయుల దేవాలయాల శిల్ప సంపద వంటివి కాక జిల్లా గా ఆవిర్భవించిన మహబూబాబాద్ కేంద్రానికి అతి దగ్గరలో అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇవేగాక జిల్లాలో జనవరి పుష్కలంగా ఉన్నందున ఏజెన్సీ ప్రాంతం అయినందున ప్రకృతి రమణీయత విస్తృతంగా ఉన్నందున వాటిని ఆస్వాదించేందుకు ఎ



నిమిది వాచ్ టవర్స్ ఉన్నాయన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .జిల్లా అద్భుతమైన చారిత్రక సంపద కూడా కలిగి వుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ మన చరిత్ర, సంస్కృతిని తెలుసుకోవాలన్నారు. పర్యాటకులు సందర్శిస్తేనే వసతులు కల్పన పెరుగుతుందని ఆ దిశగా సందర్శకులు ఆలోచన చేయాలన్నారు.శాఖ పరంగా ఆదాయం సమకూరుతుందని పర్యాటక ప్రాంతాలు విలసిల్లుతాయని జిల్లా కీర్తి ఇనుమడిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి సిపిఓ సుబ్బారావు డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

• పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంకం సతీష్

దంతాలపల్లి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మండల కేంద్రంలో శ్రీ చైతన్య పద్మశాలి సమాజం వారి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు అంకం సతీష్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు భారత స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఎనలేనివని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సాధనలో బాగంగా తన యావత్ ఆస్తిని తెలంగాణ ఉద్యమానికి ధారాదత్తం చేసిని మహానీయుడు తెలంగాణ జాతిపిత మన కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఇందులోబాగముగానే భారత పద్మశాలి సంఘం విశిష్టతను దేశానికి తెలియపరచి పద్మశాలి గొప్పతనాన్ని రాబోయే ముందు తరాల వారికి ఆదర్శంగా ఉండేందుకు వారి సేవలు మనకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి అంకం సోమేశ్, ప్రధాన కార్యదర్శి వీరభత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, శ్రీనివాస్, కోశాధికారి నాగుల ఉమేష్, గౌరవ అధ్యక్షులు జిజర్ల సోమయ్య,



కార్యదర్శి పెండెం రమేష్, కార్యవర్గ సభ్యులు ఎలగం సురేష్,జెల్ల శ్రీనివాస్, జెల్ల నరేందర్, ఎల్ల వీరస్వామి, అంకం రాజేష్, కోట ఉమేష్, మార్గం శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, శ్రీరామ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు సభను విజయవంతం చేయాలి

• ఎమ్మెల్యే రెడ్యా నాయక్



మరిపెడ, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నేడు 36 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపనకు విచ్చేయనున్న ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మహాసభను విజయవంతం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మహాసభ ఏర్పాట్లను పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ! సుమారు మహాసభకు డోర్నకల్ నియోజకవర్గం నుండి 50 వేల జనాభాకు తగ్గకుండా సభ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటి చెప్పేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక యుద్ధ సైనికుల పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని కోరారు. వీరి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి నవీన్ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ జి సింధూర కుమారి, ఎంపీపీ జి అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, మాజీ ఎంపీపీ జి వెంకన్న తదితరులు. పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



మరిపెడ, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): మరిపెడ పట్టణంలోని మాకుల పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనం స్థలాన్ని బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర కుమారి పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు , వైస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చెత్తను వేరు చేసి అందించాలి

• మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతి




తొర్రూర్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): స్వచ్ఛత హీ సేవలో భాగంగా బుధవారం వికాస్ స్కూల్‌కు సంబంధించిన విద్యార్థులకు కంపోస్ట్ డిఆర్‌సిసికి సంబంధించిన యూనిట్ను విద్యార్థులకు కండ్లకు కట్టినట్లు చూపించారు. రోడ్డుపై రాలిన ఆకులను కంపోస్ట్ ఎరువు తయారు చేయడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి బయటకు వచ్చే చెత్తను తడి పొడిగా వేరుచేసి మున్సిపాలిటీ వెహికల్స్‌కి అందించాలన్నారు. కంపోస్ట్ ఎరువుల తయారీ షేడ్ ను విద్యార్థులు తమ తల్లులకు తడి పొడి చెత్తను వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి హెల్త్ అసిస్టెంట్ రాజు. కిరణ్. దేవేందర్. వెంకన్న. విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## ఓటర్ల జాబితాను బాధ్యతగా తీసుకోవాలి



మహబూబాబాద్, సెప్టెంబర్ 27, (మనం ప్రతినిధి): ఓటర్ల జాబితా పరిశీలనలో ఎన్నికల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ల జాబితా నివేదిక రూపొందిస్తున్న తీరును జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా పరిశీలకులు సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ...ఓటర్ల జాబితా మార్పులు చేర్పులు తొలగింపులు విషయాలపై ఎన్నికల అధికారులు అవగాహన కలిగి ఉండాలని బాధ్యతతో పని చేయాలన్నారు. ఓటర్ల తొలగింపు విషయంలో మరింత జాగ్రత్త వహించాలని తగిన ఆధారాలు ఉంటేనే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు.పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లను పరిష్కరించే విధానాన్ని తెలియజేశారు.ఈ సమావేశంలో అదనపు ఆర్వో (అదనపు కలెక్టర్) డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఈ ఆర్వోలు (ఆర్‌డివోలు) అలివేలు నరసింహారావు 18 మండలాల ఏఈఆర్‌ఓలు (తాసిల్దార్లు) ఎన్నికల విభాగం అధికారులు శ్యామ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- పిండిప్రోలులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు




తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్) : జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్స వం చేసి సర్పంచ్‌ను సీట్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. చిల క్కాయాలపాడు-సీసి రోడు రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడ్డ నాటికి మనకు 7,770 మెగా వాట్స్ విద్యుత్ మాత్రమే ఉండగా, నేడు అది 18వేల మెగా వాట్స్ కు చేరుకుందని, త్వరలో 25 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుందని తెలిపారు. రైతులకు 24 గంటలు ఉచిత కరంట్ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాక తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ ఒక్కటే మిగిలింది. ఇప్పటికే తలపెట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు పుష్కలంగా సాగునీరు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటుకు పూర్వం త్రాగు, సాగునీటికి తిరుమలాయపాలెం మండల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, తెలంగాణ ఏర్పాటుతో భక్త రామదాసు ప్రాజెక్ట్‌తో సాగునీరు, మిషన్ భగీరథతో ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు కూలీనాలికి ఇతర ప్రదేశాలకు వెళ్ళేవారని, ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుండి మన ప్రాంతానికి వస్తున్నారని అన్నారు. గత 10 సంవత్సరాల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, నీరు లేక బావులు, బోరింగులపై ఆధారపడి, కరంట్ లేక ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న ప్రాంతం ఇప్పుడు సుభిక్షంగా మారి, ఆంధ్రా ప్రాంతానికి పోటీగా పంటలు పండించే స్థాయికి చేరుకుందని తెలిపారు. కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, వచ్చే మార్చి, ఏప్రిల్ నాటికి రోడ్లన్నీ పూర్తి చేస్తామన్నారు. ఎంతో వెనుకబడ్డ ప్రాంతమని, ప్రభుత్వ చర్యలతో ఇప్పుడు ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉన్నారన్నారు. కెనాల్ కు భూసేకరణ క్రింద భూమి పోకుండా, టన్నెల్ ఏర్పాటు చేసి, ప్రణాళికాబద్ధంగా 600 ఎకరాలు భూసేకరణ చేయకుండా చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ లక్ష్మణ్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, తిరుమలాయపాలెం ఎంపిపి మంగీలాల్, పిండిప్రోలు గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్, ఎంపిటిసి వెంకటేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



ఖమ్మం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): స్థానిక 10వ డివిజన్ లో రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అన్ని డివిజన్లలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసి చైర్ పర్సన్ దొరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ చావా మాధురినారాయణ రావు, మునిసిపల్ ఇఇలు రంజిత్, కృష్ణలాల్, డిఇ రంగారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబి దెందుకూరు బ్రాంచ్ కార్యాలయం ముందు ఖాతాదారుల ధర్నా

- రైతులు, పెన్షన్ దారులు అకౌంట్‌ను హోల్‌లో పెట్టిన మేనేజర్
- పెన్షన్ డబ్బులు ఇవ్వాలని నిరసన



మధిర, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): దెందుకూరు ఏపీజీవీబీ బ్యాంకులో రైతుల వ్యవసాయ రుణాల కింద ఎకౌంటు బ్లాక్ చేసి పెన్షన్స్ నిలిపివేశారు . వృద్ధాప్య పెన్షన్ దారుడు పలుమార్లు బ్యాంకు కెళ్ళి బ్యాంకు మేనేజర్‌ని అడగగా క్రాప్‌లోను తీరిస్తేనే పెన్షన్‌కు సంబంధించిన నగదు ఇస్తామని బ్యాంక్ అధికారులు తెలియజేశారు. ఇల్లు కడవడం కష్టంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ద్వారా క్రాప్ లోన్‌కు సంబంధించిన రుణం తీరుతుందని పెన్షన్ ఇవ్వాలని అడిగిన రైతులకు దెందుకూరు బ్రాంచ్ కి రెగ్యులర్ మేనేజర్‌ని కాదు తాను ఏమీ చేయలేనని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడు. క్రాప్ లోన్, రెవెన్యూ, కొత్తగా తీసుకునే రుణాదారులకి కూడా మూడు నెలల నుంచి ఇదే సమాధానం చెప్పుకుంటూ బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఏదో ఒక సమాధానం చెబుతూ వాళ్ళ సమయాన్ని వృధా చేస్తూ, రెగ్యులర్ మేనేజర్‌ని కాదంటూ సమాధానం దాటవేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో బుధవారం నిరసనకు దిగారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, సిఐటియు నాయకులు వడ్రనపు మధు, నాగేశ్వరావు మద్దతు తెలిపారు వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రైతులని పెన్షన్ దారుల్ని సమస్యల పరిష్కారం కోసం బ్యాంకుల ముందు సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.


## తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ



భద్రాచలం,సెప్టెంబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాయుధ పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆది గురువుగా, నాయకుడిగా, ప్రజాస్వామ్యవాదిగా, నైతిక విలువలు పాటించి పరిపూర్ణ జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి, కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా యూనిట్ అధికారులు, సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 వ సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీ నాడు ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలోని గిరిగాం గ్రామంలో ఒక పేద కుటుంబంలో జన్మించారు. చిన్ననాటి నుండి ఎస్టీ, బీసీ, మైనార్టీల సఖ్యత కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి ఆయనని, తాను ప్రత్యేక రాష్ట్రం కోసమే కాక, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ పాలనను మన్న అంతం చేయడానికి ప్రజలలో స్ఫూర్తి నింపి ముందుండి ఉద్యమం నడిపించాడని కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణ గడ్డ కోసం తన వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని, పదవులు కోల్పోయి తన కుటుంబానికి ఏమి మిగల్చకుండా ఆస్తిలో 1/3 వంతు ట్రస్ట్‌కు ఇచ్చి, త్యాగం చేసిన మహనీయుడని, కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకొని మనం ప్రజల కోసం చేతనైనంత సేవా కార్యక్రమాలు చేసి ప్రజలతో మమేకమై ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏవోభీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ , ఎస్ఓ సురేష్ బాబు, ఏసీఎంఓ రమణయ్య, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, డిఎంజిసిసి విజయ్ కుమార్, హెచ్ఎన్ టీసి అశోక్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, జెడియం హరికృష్ణ, వివిధ శాఖలకు చెందిన మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, సెప్టెంబర్ 27, (మనం బ్యూరో): మాజీ మంత్రి,స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పైగల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ లు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే లు బానోత్ హరిప్రియ నాయక్, రాములు నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, పోలీసు కమీషనర్ విష్ణు వారియర్, సుడా చైర్మన్ బచ్చు బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొరేపల్లి శ్వేత, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘం నాయకులు తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతోత్సవం కార్యక్ర మంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను ఆయన స్మరించుకున్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం ను సాధించారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్ర బడ్జెట్లో నేతన్నలకు రూ. 500 కోట్లు కేటాయించారని, నేతన్నలకు భీమా పథకం అమలు చేస్తున్నట్లు, అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహర్దశ వచ్చిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, బొమ్మ రాజేశ్వరరావు, పగడాల నాగరాజు, సంఘం నాయకులు చిలకమర్రి శ్రీనివాస్ బాబు, బెండెం జనార్ధన్, బండారు శ్రీనివాస్, సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల రావు, సంపత్, శివరామకృష్ణ, సుగుణకర రావు, తదితరులు ఉన్నారు.

# మళ్ళీమి మోసం చేయటానికి పర్యటన

- ఎన్నిసార్లు పుణ్యక్షేత్ర వాసులను వంచిస్తారు
- గత వాగ్దానాల మాటేంటి...?
- ఇకనైనా పాపాలకు పరిహారం చేసుకోండి
- భద్రాచలంలో కేటీఆర్ పర్యటనపై పోతినేని అనుమానాలు




భద్రాచలం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): భద్రాచలం పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ ఈ నెల 30న భద్రాచలం రానున్నారా...? లేక మళ్లీ ఏమి మోసం చేయటానికి, మాయమాటలు చెప్పటానికి వస్తున్నారా...? కేటీఆర్ స్పష్టమైన సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సూటిగా ప్రశ్నించారు. భద్రాచలం సిపిఎం కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మంత్రి కేటీఆర్ పర్యటన పై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు, ఎన్ని రూపాల్లో భద్రాచలం పుణ్యక్షేత్ర వాసులను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని పోతినేని తన ఆవేదనను వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంపై కేసీఆర్ ప్రభుత్వానికి ఎంతో చిన్న చూపు ఉందని, అందుకే రాములోరిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం కేసీఆర్ రాములోరి కళ్యాణానికి తీసుకొచ్చే తలంబ్రాల సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చారని ఆరోపించారు. 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి,1 0 కోట్లు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. మరో మారు కేసీఆర్ 1000 కోట్లు ఇస్తామని ప్రకటించి ఆ విషయం కూడా తుస్సు మనిపించారని వెల్లడించారు. భద్రాచలం పట్ట ణంలో ముంపుకు గురైన ప్రజలకు ఇస్తామన్నా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. పట్టణంలోని ఏఎంసీ కాలనీ, మనుబోతుల చెరువు కాలనీలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు నేటికీ పూర్తి కాకపోవటం సిగ్గుచేటని విమర్శించారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందివ్వకుండా, తమ స్వప్రయోజనాల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పాకులాడుతోందని ఈ ప్రభుత్వం పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని విమర్శించారు. భద్రాచలం కరకట్ట నిర్మాణాన్ని పటిష్టం చేస్తామని హామీ ఇచ్చిన, అది అమలకు నోచుకోలేదని ఇకనైనా టిఆర్ఎస్ ప్రభుత్వం పాపాలను పరిహారం చేసుకోవాలని సూచించారు. చిత్తశుద్ధితో భద్రాచలం పట్టణ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. వలస ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో వద్దిపేట, మోడీ కుంట, పాలెం వాగు, రాళ్లవాగు, ప్రగల్లపల్లి తదితర సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించి మన్యం రైతుల కష్టాలను గుర్తించాల్సింది పోయి ఏజెన్సీ వాసులను పూర్తిగా విస్మరించటం, అది బిఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యమైందని ఇకనైనా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నత్త నడక సాగుతోందని ఆయన దుయ్యబట్టారు. భద్రాచలం వస్తానని చెబుతున్న కేటీఆర్ తన తండ్రి కెసిఆర్ ఇచ్చిన పూర్వ హామీలను నెరవేర్చటానికి కావలసిన అనుమతులు మంజూరు చేపించాలని, భద్రాద్రి భవితవ్యానికి తక్షణ చర్యలు తీసుకోవాలని పోతినేని ఆకాంక్షించారు. ఇంకా మీ మాయ మాటలు వినే పరిస్థితిలో భద్రాచలం ఏజెన్సీ ప్రజలు లేరని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి ఇకనైనా మెలగాలని హితవు పలికారు. ఈ పాత్రికేయ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, భద్రాచలం పట్టణ సిపిఎం కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. రేణుక, భూక్య రమేష్, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, పాల్వంచ నాయకులు కే. సత్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలి

- జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి ఆర్ దీక్షితులు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27, (మనం ప్రతినిధి): సింగరేణి కార్పోరేట్ ఏరియా కేసిఓఏ క్లబ్లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో, కంపనీ స్థాయి ఛెస్ మరియు క్యారం పోటీలను జిఎం పర్సనల్ ఈఈ సిఎస్ఆర్ కవితా నాయుడు మంగళవారం ప్రారంభించారు. గత 2 రోజులగా జరుగుతున్న కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి. ఆర్. దీక్షితులు పాల్గొని విజేతలైన క్రీడాకారులను మరియు టీమ్ మేనేజ్మెంట్లను అభినంధించారు. ఈ సందర్భంగా దీక్షితులు మాట్లాడుతూ, క్రీడకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తి తో సమానంగా స్వీకరించాలని, ఓటమి చెందిన జట్లు మరింత పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్లలో విజేతలుగా నిలవాలని కోరారు. ఈ చెస్ క్యారమ్స్ మానసికముగా ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు కోల్ ఇండియా స్థాయిలోనే కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా నిర్వహించే పోటీలలో కూడా పాల్గొని మరిన్ని పతకాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడలకు పెద్దపీట వేస్తోందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. విజేతలు చెస్ పోటీలలో డి. కనకయ్య, ఆర్జి-1 ఏరియా,బి.శంకర్-ఆర్జి-3, బి.సత్యనారాయణ- మణుగూరు ఏరియా, ఎం.మహేందర్-ఆర్జి-1 ఏరియా, కే.రామ లక్ష్మారెడ్డి- కార్పోరేట్ ఏరియా నుండి మొదటి 5 విజేతలుగా నిలిచారు. క్యారమ్స్ పోటీలలో సింగిల్స్ నందు సుజన్ కుమార్ -శ్రీరాంపూర్ ఏరియా, మల్లేశ్-బెల్లంపల్లి ఏరియా విజేతలుగా, క్యారమ్స్ డబుల్స్ నందు సృజన్ కుమార్, రమేష్‌లు శ్రీరాంపూర్ ఏరియా, శివప్రతాప్ బి.శ్రీనివాస్ ఆర్జి-3 భూపాలపల్లి ఏరియా ఉద్యోగులు విజేతలుగా నిలిచారు. విజేతలకు ముఖ్య అతిధి జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి.ఆర్. దీక్షితులు మరియు విశిష్ట అతిధులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో విజయం సాధించిన కోల్ ఇండియా స్థాయిలో జరిగే చెస్ మరియు క్యారమ్స్ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో డివై.పిఎం జికే.కిరణ్ కుమార్, యూనియన్ నాయకులు జే.బి.మోహన్, జివి.కృష్ణా రెడ్డి, యాకూబ్, వై.వేంకటేశ్వర రావు, విల్సన్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఏవి.రమేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## నిమజ్జనం ప్రశాంతంగా జరిపించేందుకు ఏర్పాట్లు చేయండి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27, (మనంప్రతినిధి): గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛసంఘటనలుజరుగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు భక్తులు జిల్లా యంత్రాంగం సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు.9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారని, తదుపరి గణనాథుడు గంగమ్మ వడికి చేర్చుతున్నారని చెప్పారు. నిమజ్జన ప్రాంతాలలో బారికేండిగ్ దాటి భక్తులు రావొద్దని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. గజ ఈతగాళ్ళు, పడవలు, లాంచీలు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఇతర జిల్లాల నుండి కూడా నిమజ్జనానికి గణనాథులు వచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జన కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యంత్రాంగం సూచించిన ప్రదేశాలలలో మాత్రమే నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. నిమజ్జన పరిసరాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని చెప్పారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఎలాంటి సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సర్వమత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యటక దినోత్సవ సందర్భంగా శ్రమదానం



భద్రాచలం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): పర్యాటకులను కనువిందు చేసే ప్రకృతి అందాలు, దేవాలయాలు మన జిల్లాలో ఎన్నో ఉన్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాచలం దేవస్థానం వద్ద పర్యాటకశాఖ, డిఆర్డీఓ, గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో శ్రమదానం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, మానవహారం, దేవస్థానం నుండి జూనియర్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విహారయాత్రలు మానసిక ప్రేరణను పెంచుతాయని చెప్పారు. విహారయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు మానసిక ప్రేరణ పెంచడంతో పాటు చరిత్రపై అవగాహన కలుగుతుందని అన్నారు. జిల్లాలో అద్భుతమైన చారిత్రక సంపద వుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ మన చరిత్ర, సంస్కృతినీ తెలుసుకోవాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీలు చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. తీరిక సమయాల్లో కుటుంబ సమేతంగా పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తే మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. మన జిల్లాలోభద్రాచలం దేవస్థానం, పర్ణశాల, కిన్నెరసాని ప్రాజెక్టు, జింకల పార్కు, పెద్దమ్మతల్లి దేవాలయం, నవభారత్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయం, అన్నపురెడ్డిపల్లిలో బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అక్కడే శివాలయం, అశ్వారావుపేటలో గుబ్బల మంగమ్మ గుడి వంటి ఎన్నో దర్శనీయ స్థలాలున్నట్లు చెప్పారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరము ఒక్కొక్క సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం 'టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్మెంట్' అనే అంశంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి రమాకాంత్, సహకార అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎన్నారై బృందం



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కవితతో బీఆరెస్ ఎన్నారైల బృందం భేటీ అయింది. మహేష్ బిగాలా ఆధ్వర్యంలో బుధవారం వివిధ దేశాల ఎన్నారైలు అమెరికా నుంచి మహేష్ తన్నీరు (బీఆరెస్ యూఎస్ఏ అడ్వైసోరీ చైర్) , చందు తల్లా (బీఆరెస్ యూఎస్ఏ కన్వీనర్), హరీష్ రెడ్డి సురేష్ ఎమ్మెల్సీ కవిత ని కలిసి అభినందించారు. అలాగే వివిధ అంశాలపై వారు చర్చించారు. ఎన్నారైలు మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుంచి పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అలుపెరగని పోరాటం చేశారని, దాని ఫలితంగానే పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టారని , ఈ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్లమెంటు, అసెంబ్లీ చట్టసభల్లో 33 శాతం ఓబీసీలకు, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలయ్యేలా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు చేపట్టాలని అదే పోరాట పటిమతో ముందుకు వెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికలలో అమెరికాలో ఎన్నారైలందరు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా బీఆరెస్ చేస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్తామని అలాగే ఎన్నారైల తరపున ఎన్నికల ప్రచార ప్రణాలికను సిద్ధం చేసారని అన్నారు. వివిధ దేశాల ఎన్నారైలు ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారములో పాల్గొంటారని అలాగే సోషల్ మీడియా క్యాంపెయినింగ్ అండ్ టెలీఫోనిక్ కాంపెయిన్ లతో ప్రజల్లోకి బీఆరెస్ పథకాలను తీసుకెళ్తామన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



ఆర్మూర్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ తాహెర్ బిన్ హందన్, ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, నాయకులు విట్టం జీవన్,సాయిబాబ గౌడ్, గొర్త రాజేందర్, మీర్ మాజీద్, మందుల పోశెట్టి, జిమ్మి రవి, ఫయీమ్, పెద్ద పోశెట్టి, మెహబూబ్, పాషా, అఖిల్, భావేశ, రాజక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి వేముల



భీంగల్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): కమ్మర్ పల్లి మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాపూజీ విగ్రహాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కొండా లక్ష్మణ్ బాపూజీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ముక్కు సూటి వ్యక్తిత్వం గల మనిషని, ఆయన ఏ విషయమైనా సూటిగా, స్పష్టంగా చెప్పేవారని మంత్రి నాటి జ్ఞాపకాలు నేమరేసుకున్నారు. కేసిఆర్‌తో తెలంగాణ ఉద్యమంతో బాపూజీ దివిడ దీయరాని బంధమని తెలిపారు. హైదరాబాద్ లో టిఆర్ఎస్ ఆఫీస్ కోసం కిరాయికి కూడా ఎవరు ఇల్లు ఇవ్వలేనీ రోజులని ఎ వరూ కిరాయికి ఇవ్వొద్దని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. కానీ కొండా లక్ష్మణ్ బాపూజీ తనకు కేటాయించిన ఇంటిని తెలంగాణ రాష్ట్ర సమితి కోసం ఇచ్చారని, నాటి ఆంధ్ర పాలకులను ఎదురించి మలిదశ ఉద్యమానికి నీడనిచ్చిన ధీశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.



## మూడో రోజుకు చేరిన ఆశ వర్కర్ల సమ్మె



భీంగల్, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద ఆశా వర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మె బుధవారంతో మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయబద్ధమైన తమ కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర

- జిల్లావ్యాప్తంగా నిమజ్జనానికి తరలిన గణనాథులు
- మండపాల వద్ద అన్నదానాలు వేయి దీపోత్సవాలు
- భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు వీడ్కోలు





జనగామ, సెప్టెంబర్ 27, మనం ప్రతినిధి : గణేష్ నవరాత్రి ఉత్సవా లలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమం కనుల విందుగా జరిగింది. తొమ్మిది రోజులుగా పూ జించిన గణనాథునికి జిల్లా ప్రజలు భక్తులు వీడ్కోలు పలికారు. గణేష్ న వరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి బయలుదేరిన గ ణనాథులకు చౌరస్తాలో బిజెపి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు వీడుకో లు పలికారు. జనగామ జిల్లా కేంద్రంలోని జ్యోతి నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వ హించి అన్నదాన ప్రసాదాలు అందించారు. అనంతరం స్వామి వారి వద్ద తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలం వేయగా విజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు 17 వేల రూపా యలకు దక్కించుకున్నా రు. జిఎంఆర్ కాలనీలో వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన కలశంను వేలం వేయగా సురేష్ రెడ్డి విద్యలు దక్కించుకున్నారు. వా సవి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వ ద్ద వేయి దీపోత్సవాల కార్యక్రమంలో మహిళా భ క్తులు పాల్గొన్నారు. జనగామ జిల్లా లింగాల గణపు రం మండలం నెల్లుట్ల గ్రామ చెరువులో నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా ని మజ్జనం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడుగ డు గున భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎ ప్పటికప్పుడు తనిఖీలు చేసి నిమజ్జనం చేయించారు. దీంతో జిల్లావ్యా ప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఆయా గ్రామాల చె రువులలో నిమజ్జనం చేసి స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు.





# నేడు గణేశ్ నిమజ్జనం..

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు ఇలా!



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): నగరంలో గణేశ్ నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఏకదంతుడి శోభాయాత్రలకు విఘ్నాలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టింది. శోభాయాత్రలు సాగే దారుల్లో సాధారణ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. బాలాపూర్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వరకు సాగే ప్రధాన శోభాయాత్రతో పాటు.. ఊరేగింపు జరిగే రహదారుల్లో సాధారణ ప్రజల వాహనాల రాకపోకలకు అనుమతి ఉండదు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే లారీలకు శనివారం రాత్రి వరకు నగరంలోకి అనుమతి ఉండదు. ప్రైవేటు బస్సు ఆపరేటర్లు ఓఆర్ఆర్తో పాటు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని ట్రాఫిక్ అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ పాతబస్తీలో కేశవగిరి, మహబూబ్ నగర్ చౌరస్తా, ఇంజిన్ బౌలి, నాగుల్ చింత, హిమ్మత్‌పురా, హరిబౌలి, అస్రా హాస్పిటల్, మొఘల్ పురా, మదీనా చౌరస్తా, ఎంజే బ్రిడ్జి, దారుల్ షిఫా చౌరస్తా, సిటీ కాలేజి వద్ద వాహనాల మళ్లింపు ఉంటుంది. చంచల్ గూడ జైలు చౌరస్తా, మూసారంబాగ్, చాదర్ ఘాట్ బ్రిడ్జి, సాలార్జంగ్ బ్రిడ్జి, అఫ్జల్ గంజ్, పుత్లీబౌలి చౌరస్తా, ట్రూప్ బజార్, జామ్ బాగ్ క్రాస్ రోడ్స్, కోఠి ఆంధ్రాబ్యాంకు వద్ద వాహనాలను దారి మళ్లిస్తారు. మధ్యమండలంలో చాపెల్ రోడ్డు ప్రవేశం, జీపీవో వద్ద గద్వాల్ సెంటర్, షాలిమార్ థియేటర్, గన్ ఫౌండ్రి, స్కైలైన్ రోడ్డు ప్రవేశం, దోమల్ గూడలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడలి, బూర్గుల రామకృష్ణా రావు భవన్, ఇక్బాల్ మినార్, రవీంద్ర భారతి, ద్వారకా హోటల్, ఖైరతాబాద్ చౌరస్తా, చిల్డ్రన్స్ పార్క్, వైస్రాయ్ జంక్షన్, కవాడిగూడ కూడలి, ముషీరాబాద్ చౌరస్తా, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, లోయర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దేవాలయం, ఇందిరాపార్క్ జంక్షన్ వద్ద వాహనాల మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు.

పశ్చిమ మండలం పరిధిలో టోప్ ఖానా మసీదు, అలస్కా హోటల్ కూడలి, ఉస్మాన్ గంజ్, శంకర్ బాగ్, సీనా హోటల్, ఎగ్జిబిషన్ మైదానం సమీపంలోని అజంతా గేట్, ఆబ్కారీ లేన్, తాజ్ ఐలాండ్, ఏఆర్ పెట్రోల్ పంపు వద్ద వాహనాలు మళ్లిస్తారు.

ఉత్తర మండలం పరిధిలో కర్బలా మైదానం, బుద్ధ భవన్, సెయిలింగ్ క్లబ్, నల్లగుట్ట కూడలి వైపు నుంచి నెక్లెస్ రోడ్డు, అప్పర్ ట్యాంక్ బండ్‌పైకి ట్రాఫిక్‌ను అనుమతించరు. సికింద్రాబాద్‌లో సీటీవో, వైఎంసీఏ, ప్యారడైజ్ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, బాటా, ఘాన్స్ మండీ వద్ద వాహనాలను మళ్లించనున్నారు.

### నిమజ్జనం చేశాక ఇలా వెళ్లాలి..

ఎన్టీఆర్ మార్గ్‌లో వినాయకుడిని నిమజ్జనం చేసిన తర్వాత నిర్వాహకులు ఖాళీ వాహనాలను నెక్లెస్ రోటరీ, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, కేసీపీ మీదుగా తీసుకెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అప్పర్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం చేసిన వారు వాహనాలను చిల్డ్రన్స్ పార్క్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ, ముషీరాబాద్ మీదుగా వెళ్లాలి. బైబిల్ హౌజ్ రైల్ ఓవర్ బ్రిడ్జి మీదుగా లారీలను అనుమతించబడవు.

### సందర్శకుల పార్కింగ్ ఇలా..

ట్యాంక్‌బండ్లో నిమజ్జనోత్సవం తిలకించేందుకు వెళ్లే ప్రజల వాహనాలు నిలిపేందుకు ప్రత్యేక కేంద్రాలు సిద్ధం చేశారు. సాగర్ చుట్టూ ఉండే ప్రత్యేక పార్కింగ్ కేంద్రాల్లోనే తమ వాహనాలను నిలపాలని పోలీసులు సూచించారు. ఖైరతాబాద్ చౌరస్తాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్, ఆనంద్ నగర్ కాలనీ నుంచి రంగారెడ్డి జిల్లా జెడ్పీ కార్యాలయం దారి, బుద్ధ భవన్ వెనక వైపు, గోసేవా సదన్, లోయర్ ట్యాంక్ బండ్, కట్ట మైసమ్మ దేవాలయం, ఎన్టీఆర్ స్టేడియం, నిజాం కాలేజీ, పబ్లిక్ గార్డెన్స్‌లో పార్కింగ్ కేంద్రాలు ఉంటాయని తెలిపారు.

### ఆర్టీసీ బస్సులకు సైతం ట్రాఫిక్ ఆంక్షలు

ఆర్టీసీ బస్సులకు సైతం ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. నిమజ్జనం రద్దీని బట్టి బస్సుల రాకపోకలపై నియంత్రణ ఉంటుందన్నారు. హుస్సేన్ సాగర్కు కొద్ది దూరంలోనే సిటీ బస్సులను నిలిపివేస్తామన్నారు. అక్కడి నుంచి ప్రజలు నడుచుకుంటూ వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. మెహిదీపట్నం బస్సులను మాసాబ్ ట్యాంక్, కూకట్ పల్లి బస్సులు ఖైరతాబాద్ చౌరస్తా, సికింద్రాబాద్ బస్సులు సీటీవో, ప్లాజా, ఎస్ బీహెచ్, క్లాక్ టవర్, చిలకలగూడ చౌరస్తా, ఉప్పల్ బస్సులు రామంతాపూర్ టీవీ స్టూడియో, దిల్ సుఖ్ నగర్ బస్సులు గడ్డి అన్నారం, చాదర్ ఘాట్, రాజేంద్రనగర్ బస్సులు దానమ్మ హట్స్, మిదాని బస్సులు ఐఎస్ సదన్, అంతర్ నగర బస్సులు నారాయణ గూడ వైఎంసీఏ వద్ద నిలిపివేయనున్నట్లు తెలిపారు.

### జిల్లాల బస్సుల మళ్లింపు ఇలా..

జిల్లాల నుంచి ఎంజీబీఎస్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులను సైతం వివిధ ప్రాంతాలకు మళ్లించనున్నారు. రాజీవ్ రహదారి, ఎన్‌హెచ్ 7 వైపు నుంచి వచ్చే వాహనాలు జేబీఎస్, వైఎంసీఏ, సంగీత్ చౌరస్తా, తార్నాక, జామై ఉస్మానియా ఫ్లైఓవర్, నింబోలి అడ్డా, చాదర్ ఘాట్ మీదుగా వెళ్లాలని సూచించారు. బెంగళూరు రహదారిపై వచ్చే వాహనాలు ఆరాంఘర్ చౌరస్తా, చంద్రాయణగుట్ట చౌరస్తా, ఐఎస్ సదన్, నల్గొండ క్రాస్ రోడ్స్, చాదర్ ఘాట్ మీదుగా మళ్లించనున్నారు. ముంబయి జాతీయ రహదారి వైపు నుంచి వచ్చే వాహనాలను.. గోద్రెజ్ కూడలి, నర్సాపూర్ చౌరస్తా, బోయిన్ పల్లి, జేబీఎస్, వైఎంసీఏ, సంగీత్, తార్నాక, జామై ఉస్మానియా ఫ్లైఓవర్, అడిక్ మెట్, నింబోలి అడ్డా మీదుగా వెళ్తాయని తెలిపారు.

## కోల్ ఇండియా చైర్మన్ హామీతో మూడు రోజుల సమ్మె వాయిదా

మంచిర్యాల, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): బొగ్గుగని కార్మికుల వేతనాల 11 వ వేతన ఒప్పందం డి.పి.ఈ .మార్గదర్శకాలకు భిన్నంగా ఒప్పందం జరిగిందని కోల్ ఇండియా అధికారుల సంఘం తప్పుపట్టి, జబల్పూర్ హై కోర్టులో కేసు వేసి అడ్డుకునే ప్రయత్నాన్ని నిరసిస్తూ జాతీయ సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్‌లు ఏకమై దేశ వ్యాప్త బొగ్గు గనుల్లో అక్టోబర్ 5,6,7 తేదీల్లో మూడు రోజుల సమ్మెను వాయిదా వేసుకున్నాయి. బుధవారం న్యూఢిల్లీలో కోల్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం, జాతీయ సంఘాల నాయకుల మధ్య చర్చలు జరిగాయి. బొగ్గు గని కార్మికుల 11 వ వేతన ఒప్పందానికి సంబంధించి భారత ప్రభుత్వం నుండి అనుమతి పొందేందుకు తాను అన్ని విధాలా కృషి చేస్తానని, అంతేకాకుండా యాజమాన్యంకు కూడా హైకోర్టులో తమ వైఖరిని గట్టిగానే తెలియజేస్తామని సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామని చైర్మన్ చెప్పినట్లు సమాచారం. కోల్ ఇండియా చైర్మన్ హామీ మేరకు మూడు రోజుల సమ్మె వాయిదా వేస్తూ అన్ని జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు సీఐటీయూ నాయకు తెలిపారు. యాజమాన్యం నుంచి హామీ లభించడంతో అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో చేపట్టనున్న సమ్మెను వాయిదా వేయాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయని, ఈ లోగా సీఐఎల్ యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోలేకపోతే అక్టోబర్ 12 నుంచి మూడు రోజుల పాటు సమ్మె తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు తెలిపారు. ఇదిలా ఉండగా కోల్ ఇండియా అధికారుల సంఘం తీరును నిరసిస్తూ దేశవ్యాప్త బొగ్గు గనుల్లో 3 రోజుల సమ్మె పిలుపుపై దాంతో దిగి వచ్చిన కోల్ ఇండియా యాజమాన్యం బుధవారం న్యూడిల్లి లో అన్ని జాతీయ సంఘాలతో కోల్ ఇండియా చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తే అన్ని జాతీయ సంఘాల నాయకులు కే.లక్ష్మారెడ్డి (బి.ఎం.ఎస్.), నాథులాల్ పాండే (ఎచ్.ఎం.ఎస్.),రామేంద్ర కుమార్ (ఏ.ఐ.టి.యు.సి), డి.డి. రామనాథం (సి.ఐ.టి.యు),కుమార్ జై మంగళ్ (ఐ.ఎన్.టి.యు.సి) లు పాల్గొన్నారు.

## 30న ట్రస్మా ఆధ్వర్యంలో గురు పూజోత్సవం

- ట్రస్మా జిల్లా అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 27, మనం న్యూస్: సెప్టెంబర్ 30వ తేదీన సిద్దిపేట జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ట్రస్మా జిల్లా అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున సిద్దిపేట ప్రెస్క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన సిద్దిపేటలోని కొండా భూదేవిగార్డెన్‌లో ఉదయం 11 గంటలకు ఆత్మీయ సమ్మేళనం, గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి హరీష్‌రావు హాజరవుతారని, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఐదు లక్షల బీమా సౌకర్యం కూడా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. కావున సెప్టెంబర్ 30న నిర్వహించే కార్యక్రమానికి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జనరల్ సెక్రటరీ సంపత్‌కుమార్, ట్రెజరర్ భగవాన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కొండపాక, సెప్టెంబర్ 27, మనం న్యూస్: కొండపాక మండలం దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘ భవనంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజానికి, ప్రజలకు చేసిన సేవలను గురించి కొనియాడారు. నేటితరం రాజకీయ నాయకులకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బొజ్జ మహదేవ్, వడ్లకొండ శ్రీనివాస్, శ్రీహరి, బొజ్జ చక్రధర్, చిలిగాని శ్రీనివాస్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు వడ్లకొండ మల్లేశం, వడ్లకొండ శ్రీనివాస్, సభ్యులు కొంక ప్రభాకర్, రామచంద్రం, లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలి

- పిఎన్ఆర్ సేవా ట్రస్టు అధినేత పోల్కంపల్లి నరేందర్

కొండపాక, సెప్టెంబర్ 27, మనం న్యూస్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే దేశభక్తిని, జాతీయతను, క్రమశిక్షణను, నైతిక విలువలను అలవర్చుకోవాలని పిఎన్ఆర్ సేవా ట్రస్టు అధినేత పోల్కంపల్లి నరేందర్ అన్నారు. మన మట్టి మన దేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించేందుకు మన మట్టి మన దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఎన్ఆర్ ట్రస్టు అధినేత నరేందర్ మాట్లాడుతూ భారతీయులంతా మన సహోదరులేననే భావనతో ప్రతి ఒక్కరితో స్నేహపూరితంగా మెలగాలన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెడుతూ దేశ సేవకై అంకితం కావాలన్నారు. అనంతరం స్వచ్ఛమైన మట్టిని కలశం పాత్రలోకి తీసుకొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, రామచంద్రం, శంకర్, శ్రీనివాస్, శ్రీచరణ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను



బేతంచర్ల, సెప్టెంబర్, 27, మనంన్యూస్ : మండలం పరిదిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య నియోజకవర్గ టిడిపి నాయకులూ గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రతి గ్రామంలో బూత్ కన్వీనర్స్ మరియు టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్ బుక్కాపురం సర్పంచ్ నాగరాజు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మన్న జిల్లా ఎసిసెల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్ మండల కోసం ఎసి సెల్ అధ్యక్షుడు రాముడు రామ్ తిమ్మారెడ్డి అంబాపురం చంద్ర మధుసూదన్ రామద్దయ్య శివ నారాయణ పెద్ద స్వామి వెంకటరాముడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరి వీధి పందుల దొడ్డిగా మార్చారు



దేవనకొండ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : నగరి వీధిలో పీర్ల చావడి అగ్నిగుండంలో భక్తిశ్రద్ధలతో అక్కడ పూజలు చేస్తూ ఉంటారు. అక్కడ పందులు మలవిసర్జన చేస్తూ పగలు రాత్రి తేడా లేకుండా పందుల సంచారం పెరిగిపోయింది. వీధిలో పందులను నివారించేందుకు అధికారులు విఫలమయ్యారు. పందుల కారణంగా అపరిశుభ్రత పెరిగిపోయింది. అధికారులు పరిశుభ్రతకు పెద్దపీట ఇస్తున్నామంటున్నారు తప్ప పందులు విషయంలో మాత్రం విఫలమవుతూనే ఉన్నారు. పందుల పెంపకందారుల్లో మార్పు రావడం లేదు. దీంతో పట్టణంలోని తదితర ప్రాంతాల్లో పందుల కారణంగా అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. అసలే వర్షాకాలం కావడంతో పంచాయతీ అధికార్లు ఇప్పటి నుంచే పందుల విషయంలో చర్యలు తీసుకోకపోతే రోగాలు ప్రభలే ప్రమాదముందని ప్రజలు వాపోతున్నారు. పందుల సంచారాన్ని నివారించి పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టాలి. మరోపక్క పందుల పెంపకందార్లతో పంచాయితీ, పోలీస్ అధికార్లు చర్చించి పట్టణ శివారు ప్రాంతాల్లో పందులను పెంచుకునేలా పట్టణంలో సంచరించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు బాబుతో నేను



బేతంచర్ల, సెప్టెంబర్, 27, మనంన్యూస్ : బేతంచర్ల పట్టణములో చాకలి పేట కాలనీలో బాబుతో నేను అనే కార్యక్రమం టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు లోకేష్ గౌడ్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశి కానాల అంజి శ్రీపతి నాగరాజు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానం



దేవనకొండ సెప్టెంబర్ 27, మనం న్యూస్ : దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేసిన ఈశ్వరయ్య రాంమోహన్ ఉమ బాయిలకి పీ హెచ్ సిలో వారు చేసిన సేవనాలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమమునకు మెడికల్ ఆఫీసర్ విజయ బాస్కర ఆధర్వం లో నిర్వహించడం జరిగినది. ఇందులో ఫాల్గొన్న వక్తలు మెడికల్ ఆఫసర్ కల్యాణ్ మరియు అరుణ జ్యోతి మరియు అ తావుల్లా మరియు పీ హెచ్ సి సూపర్ వైజర్ రంగ స్వామి, శ్రీధర్ హనుమంతమ్మ, పద్మావతి వీరు చేసిన సేవలు గుర్చి కొనియాడారు. ఇందులో పీ హెచ్ సి వైద్య సిబ్బంది ఎయన్ఎం, ఎంయల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటా

- మీ గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగు, తాగునీరు అందిస్తా
- చంద్రబాబుకు మద్దతుగా నిలవండి
- టిడిపి ఇన్చార్జ్ తిక్కారెడ్డి





మంత్రాలయం, సెప్టెంబర్, 27, మనంన్యూస్ : ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి మీ గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగు త్రాగునీరు అందిస్తానని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో మీ భవిష్యత్తుకు మా గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని జగన్ మోహన్ రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టించారన్నారు. అలాగే నారా లోకేష్ని, ఆయన సతీమణి భువనేశ్వరిని, కోడలు బ్రాహ్మణిని కూడా అరెస్టు చేస్తామని చెబుతున్నారని అన్నారు. జగన్ జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజ



లకు తాగునీరు, సాగునీరు కానీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు గాని, రైతంగానికి గిట్టుబాటు ధరలో అన్నింట్లోనూ వైఫల్యం చెందారన్నారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి వస్తారని ఉద్దేశంతోనే రాజకీయ కక్షతోనే అక్రమ కేసులో పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టించారన్నారు. అంగళ్ళ గ్రామంలో 400 మంది తెలుగుదేశం కార్యకర్తలు ఒక్కని కొట్టారని ఆయనకు దెబ్బలు తగల్లేదని అయినా వాళ్లపైన మర్డర్ కేసులో బనయించారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కుమ్మక్కై తెలుగుదేశం పార్టీ దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. మేము అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ పథకాలలో భాగంగా ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలకు 15వేల రూపాయలు, 18 సంవత్సరాల ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ మతి కింద 3000, రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమందు ఎంతమంది పిల్లలు చదువుకుంటే ఎంత మందికి 15000 రూపాయలు వేస్తానన్నా, అధికారంలోకి వచ్చాక మాట తప్పరన్నారు. హనుమంతు సర్పంచిగా ఉన్నప్పుడు నేను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పుడు బాలనాగరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీ గ్రామానికి రూ.12 కోట్లతో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించాన్ని, దానిని నాలుగు సంవత్సరాల నుంచి పూర్తి మీరు నన్ను నమ్మండి మీ ప్రక్క గ్రామమైన సూగురు, బూదురుకు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగునీరు త్రాగునీరు ఎలా అందించాను అదేవిధంగా మీ గ్రామానికి కూడా లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగు త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో మీ గ్రామానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి తిక్కా రెడ్డికి ఓటు వేయొద్దండని చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు రావని చెప్పారని అన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చాక ఆయన బంగారు పాదాలను చిలకలడోణ గ్రామంలో పెట్టించి బటన్ నొక్కించి వర్షాలు కురిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీ గ్రామానికి సిసి రోడ్లు వేయించామని, వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు జానెడు రోడ్డు కూడా వేయించ లేదన్నారు. ప్రజలు గమనించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబు ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలదోన క్లస్టర్ ఎల్లారెడ్డి బూతులు మల్లికార్జునరెడ్డి మాజీ సర్పంచ్ హనుమంతు మీడియా కోఆర్డినేటర్ విజయరామరెడ్డి మాజీ ఎంపీటీసీ ఈరన్న తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి చేసింది చంద్రబాబే !

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి



కర్నూలు, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశకు, మరియు అవశేష ఆంధ్రప్రదేశకు ఎనలేని సేవలందించిన నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర ముఖ్యమం త్రి జగన్మోహన్రెడ్డి ప్రోద్బలంతో సి.ఐ.డి అక్రమ కేసుబనాయించి జైలుకు పంపించింది. వారి అరెస్టునుకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళను జరుగుతున్నాయని, హైదరాబాదలో ఆందోళను చేస్తున్న వారిపై తెలంగాణా రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. అసందర్భోచిత వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబునాయుడు విడుదల కోరుతో కర్నూలు నియోజకవర్గంలో టి.జి. భరత్ అద్వర్యంలో నిర్వసించుచున్న నిరసన దీక్షకు వారు సంఘీభావం తెలియజేసిన సందర్భంగా పత్రికల వారితో మాట్లాడుతూ. రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రకటిత ఎమర్జెన్సీని గురించి కొంత మంది పక్కరాష్ట్రాలకు చెందిన నా సహచరులు ఆంధ్రప్రదేశ్లో ఎమర్జెన్సీ అమలులో ఉదా అని ప్రశ్నిస్తున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని పోలీస్ ఆంక్షలు ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు అమలు చేస్తున్నారనీ వారు అడిగారనీ తెలిపారు. హైదరాబాద్ నుండి రాజమండ్రికి చంద్రబాబునాయుడుకి మద్దతుగా కార్లర్యాలీతో వస్తున్న ఐ.టి. ఉ ద్యోగులపై ఆంక్షలు పెట్టడం, ఆంధ్రప్రదేశ్ వారు ఇక్కడ ఆందోళను చేపట్టకూడదని తెలంగాణ మంత్రి కె.టి.ఆర్కు జగన్తో ఉన్న లోపాయికారి ఒప్పందాల కారణంగా ఆంధ్రులను కించపరిచేలా మాట్లాడారనీ, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలోనే కాక యావత్ ప్రపంచంలోనే ఈ రోజు చంద్రబాబునాయుడుకి మద్దతుగా నిరసనలు, ధర్నాలు చేస్తుంటే చంద్రబాబు ద్వారా లబ్ధిపొందిన ఎంతో మంది వారికి మద్దతు తెలుపుతున్నారు. తెలంగాణాలో చంద్రబాబు చేసిన అభివద్ధికారణంగా వారికి మద్దతుగా నిలుస్తున్నారని, దీనిని కె.టి.ఆర్. జీర్ణించుకోలేకున్నారనీ, కేవలం ఆంధ్ర సి.యం. జగన్ ఉన్న అక్రమ లావాదేవీలే దీనికి కారణమనీ తెలియజేశారు. ఎడారిలా ఉన్న బంజారాహిల్స్, జూబ్లీహిల్ ప్రాంతాలు ఈ రోజు సింగపూర్ మలేషియాను తలపించేలా ఉన్నాయంటే దానికి కారణం చంద్రబాబు గారనేది నగ్నసత్యమనీ హైటెకిసిటీ నిర్మాణం వంటి వాటిని ఎవరు కాదనలేరనీ, గుర్తుచేస్తున్నా. ఈ రోజు మీ తండ్రి ఈ స్థాయిలో ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబేననే సంగతి గుర్తుంచుకో కె.టి. ఆర్. మరోసారి నోరు జారవద్దని హితవు కోరుతున్నా. రాష్ట్రంలో చంద్రబాబుకి మద్దతుగా కొనసాగుతున్న అందోళనలు రోజు రోజుకు అధికమౌతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్కు మాత్రం కనిపించడంలేదు. సైకో జగన్ చంద్రబాబు నాయుడుని జైలులో కూర్చోబెట్టారు. కానీ వారి వైకాపా పార్టీ నాయకులు యం.యల్.ఎ.లు, యం.పి.లు మంత్రులు భయాందోలనతో కొట్టుమిట్టాడుతున్నారనీ, మా సైకో ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబును జైలుకు పంపిన కారణంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని ఓడించి, ఖచ్చితంగా చంద్రబాబునాయుడుకి అధికారాన్ని బంగారుపల్లెంలో పెట్టి ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చొబెడుతారని తమ మనో భావాలను తెలుపు చున్నారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచక పరిస్థితులపైన కేంద్రం స్థాయిలో తెలియజెప్పేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులురాష్ట్రప్రతి ని కలిసి విన్నవించడం జరిగిందని, అలాగే తెలుగుదేశం యం.పి.లు పార్లమెంట్లో కూడా ఈ రాష్ట్ర పరిస్థితులను చర్చకు తీసుకొని రావడం జరిగిందనీ, ఇంత జరుగుతున్నా కేంద్రప్రభుత్వం ఎందుకో మిన్నకుందనీ, ఇప్పటికైనా దేశ ప్రదాని నరేంద్రమోది ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమ పాలన, ఎంతో మందిని ఎన్నో రకాలుగా ఇబ్బందు లకు గురిచేస్తున్నా, అరెస్టులు చేయిస్తున్నా, పోలీస్ వ్యవస్థ పూర్తిగా వన్ సైడుగా వై.యస్.ఆర్.సి.పి.కి అనుకూలంగా వ్యవహరించి నియంత జగన్కు పూర్తిగా తొత్తులుగా వ్యవహరిస్తున్నా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతున్నా ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనీ, ఇప్పటికైనా రాష్ట్రంలోని శాంతిభద్రతలపై నివేదికలు తెప్పించుకొని, రాష్ట్రంలో అరాచకాలను అరికట్టేందుకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, రాష్ట్ర పతిపాలన విధించి ఎన్నికలు జరిపించాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. నంద్యాల నాగేంద్రకుమార్, యస్. అబ్బాస్, నాగరాజుయాదవ్, మంచాలకట్ట భాస్కరరెడ్డి, వినోద్కుమార్ చౌదరి, ఎల్లప్ప, రాజ్యలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి నేడు చీకటి రోజు - ఆప్తా

కర్నూలు, సెప్టెంబర్, 27, మనం న్యూస్ : ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఉద్యమాలు చేస్తున్న తరుణంలో శాసన సభలో మెజారిటీ వున్నందున రాష్ట్రంలో ఉన్న మూడున్నర లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల మనో భావాలకు వ్యతిరేకంగా నేడు శాసన సభలో జీపిఎస్ బిల్లును ఆమోదించింది. పాత పెన్షన్ విధానం వలన 40 సంవత్సరాల తరువాత ప్రభుత్వంపై పెనుభారం పడుతుందనీ, కాంట్రిబ్యూషన్ పెన్షన్లో ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ను కూడా లేకుండా జిపిఎస్ విధానం తేవడం దారుణం. దీనిని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఖండిస్తుంది. రాష్ట్రంలో ఉపాధ్యాయ మరియు విద్యారంగ నిపుణులకు అభిప్రాయాలకు విరుద్ధంగా ఎన్ ఇ పి నీ అమలులోకి తెచ్చారు. స్కూల్ మెర్జింగ్ చేయటం ద్వారా ప్రభుత్వ ప్రాథమిక విద్యా రంగంను నాశనముచేశారు. ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు ఇష్టం లేకుండా ఐఆర్ కంటే తక్కువగా చరిత్రలో లేని విధంగా పి ఆర్ సి ఫిట్మెంట్ ఇచ్చి ఘనత వహించారు. ప్రస్తుతం ఓపిఎస్ కావాలి అనే ఉద్యోగ ఉపాధ్యాయులు పోరాడుతుంటే ప్రభుత్వ విధానం పేరుతో జిపిఎస్ ను అమల్లోకి తెస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వ విధానం పేరుతో ప్రభుత్వం ఏకపక్షంగా విధాన నిర్ణయాలు తీసుకుంటే వ్యవస్థలో వచ్చే వచ్చే మార్పులు చేర్పులు తీవ్ర ప్రభావం చూపుతాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు మొట్టమొదటిసారిగా ఏళ్ల తరబడి పెండింగ్లో పెడుతూ చరిత్ర సష్టిస్తున్నారు.ప్రజా సంక్షేమం పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను చిన్న చూపు చూడటం బాగా లేదు. దేశంలో అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జిపిఎస్ విధానం అమలులోకి తెచ్చి ఉద్యోగ మరియు ఉపాధ్యాయుల సంక్షేమంకు గండి కొడుతుంది. నేటికీ ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్ లీవ్ బకాయిలు సుమారు రెండు సంవత్సరాల పైగా పెండింగ్లో ఉన్నాయి అలాగే మెడికల్ బిల్లులు ఏపీజి ఎల్ఐ బిల్లులు అనేకం పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం వీటిని చెల్లించడం కొరకు సంఘాలతో జరిగిన సమావేశాల్లో వాయిదాల మీద వాయిదాలు చెపుతూ వస్తుంది. చివరి వాయిదాగా చెప్పిన సెప్టెంబర్ నెల కూడా అయిపోవస్తుంది ఇంతవరకు వీటి చెల్లింపుపై ఎటువంటి చర్యలు తీసుకో లేదు. సిపిఎస్, జిపిఎస్లకు ఆప్షన్ ఇచ్చిన విధంగా ఓపిఎస్ కు కూడా ఆప్షన్ అవకాశం ఇస్తే బాగుంటుంది. ఎవరికీ ఇష్టం వచ్చిన విధానంలో వారు వెళతారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయవలసిందిగా. ఏజిఎస్ గణపతి రావు ఆప్తా రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రకాష్ రావు ఆప్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శివిజ్ఞప్తి చేశారు.

## రోగికి సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలి

- పూనమాల కొండయ్య స్పెషల్ చీఫ్ సెక్రటరీ

కర్నూలు, సెప్టెంబర్, 27, మనం న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రానికి వచ్చిన రోగికి సంతృప్తికరమైన సేవలు అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి పూనం మాలకొండయ్య అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించినారు.బుధవారం సాయంకాలం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా పూనమ్ మాలకొండయ్య అన్ని జిల్లా కలెక్టర్లు వారు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పైలెట్ క్యాంపు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత కలెక్టర్లు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ఆధారంగా నిర్దిష్టమైన సూచనలు తెలియజేశారు. అందులో సురక్ష కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరూ సంతప్తికరంగా సేవలు పొంది వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు .రోగులకు కావలసిన సదుపాయాలు, కూర్చోవడానికి, ఉండటానికి గాలి , వెలుతురు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రోగులకు ఇవ్వవలసిన మందులు చేయవలసిన ఆరోగ్య పరీక్షలు ఆలస్యం లేకుండా చేసి వారిని త్వరగా ఇంటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రోగులు ఎక్కువమంది ఉన్నప్పుడు ఏఎన్ఎంలు లేదా మల్టీపర్పస్ హెల్త్ పర్సన్స్ ద్వారా ప్రజలకు వచ్చే రోగాల మీద అవగాహన కల్పించే కార్యక్రమం చెప్పి వీలైతే వీడియో రూపకంగా వారికి చూపించి వారికి అవగాహన వచ్చే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన డాక్టర్లు, స్పెషలిస్టులకు కేంద్రంలో ఉన్న సదుపాయాలు, ఈసీజీ మీటర్లు, టెస్టింగ్ కిట్లు మొదలగు వివరాలు వారికి తెలపాలని కోరారు .డాక్టర్లకు గ్లవ్స్, మాస్కలు అందించాలని వారికి అవసరమైన రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, భోజన, వాహన సదుపాయం అవసరమైన విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించినారు.ఆరోగ్య లోపాలు ఉన్న విద్యార్థులు , ముసలివారులను కేంద్రానికి తీసుకుని రావడానికి వదిలిపెట్టడానికి వాలంటీర్లు, ఏఎన్ఎంల సేవలు తీసుకోవాలని ఆదేశించినారు. మందులు కేంద్రానికి అవసరమైన మేర పంపడం జరిగింద అని తెలిపారు .ఈ కార్యక్రమము దాదాపు 45 రోజులు జరుగుతుంది కావున దీనిపైన ప్రజలకు సరియైన అవగాహన కల్పించి వారి ఆరోగ్య సమస్యలను నివారించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించినారు.ఈ సమావేశానికి డిఎం అండ్ హెచ్ ఓ హాజరయ్యారు.


## హాస్టల్ ఏర్పాటుపై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి

- మండల కేంద్రంలో హాస్టల్ ఏర్పాటు చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తాం.. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం స్పష్టీకరణ
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి




దేవనకొండ సెప్టెంబర్ 27, మనం న్యూస్ : మండల కేంద్రమైన దేవనకొండలో ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటుపై అధికారులు నోరు ఇవ్వాలి తక్షణమే స్పందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి.రంగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. మధు, భాస్కర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాబుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి తాసి ల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేవనకొండ మండల కేంద్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువు కునేందుకు వీలుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గహం బీసీ బాయ్స్ హాస్టల్ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర వసతిగహం ఏర్పాటు విషయంలో ఎందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నోరు తెరవడం లేదన్నారు. పేద విద్యార్థులకు హాస్టల్ సదువులు అవసరం లేదా అని వారు ఆరోపించారు. ఎన్నో ఏళ్ల పోరాటం డిఎన్టి హాస్టల్కు సొంత భవనాలు కేటాయించాలని పోరాడితే.. తీరా హాస్టల్ను మూతవేసేలా చేశారన్నారు. పేద విద్యార్థులకు పెద్దపీట వేసేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరు సరిగా లేదన్నారు. ఇప్పటికైనా దేవనకొండ మండల కేంద్రంలో బాలుర వసతి గహాన్ని ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. హాస్టల్ వసతి ఏర్పాటు చేసేంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సురేంద్ర, ఏఐవైఎఫ్ మండల నాయకులు రవి, రామాంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి మహధర్నాను జయప్రదం చేయండి




బేతంచెర్ల, సెప్టెంబర్ 27, మనంన్యూస్ : ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ చట్టాన్ని అమలుకోసం అసైన్డ్ మెంట్ భూ సేకరణ చట్టం అమలుకోసం ఈనెల 29న విజయవాడలోని ధర్నాచౌక్ దగ్గర జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈశ్వరయ్య వ్యవసాయ కార్మికులను కోరారు.స్థానిక మండలంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో సంఘం పట్టణ కార్యదర్శి హైమావతి అధ్యక్షతన సమావేశం జరిగింది.అనంతరం అర్.ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పరిపాలన అధ్వాన్నంగా తయారైందని వ్యవసాయ కార్మికుల హక్కులను దళిత గిరిజనుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి అని వారు విమర్శించారు అనేక సంవత్సరాలుగా దళితులు సామాజికన్యాయం కోసం రోడ్డెక్కుతున్న వారికి న్యాయం జరగటంలేదని ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దళిత గిరిజనులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ను 300 యూనిట్లకు పెంచాలని కోనేరు రంగారావు భూకమిటి సిఫార్సులను అమలు జరపాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడి ప్రవైట్ రంగంలో రిజర్వేషన్లు అమలు జరపాలి వారు డిమాండ్ చేశారు.ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఈరాయిపల్లె అర్జున్ కమిటి సభ్యులు దూదేకుల దస్తగిరిమ్మ సుభద్రమ్మ, ఎం.శేషమ్మ తదితరులు హాజరయ్యారు.

## ఆసియా గేమ్స్ చరిత్రలో తొలిసారి..

### పాక్ చేతిలో ఓడిన భారత స్క్వాష్ టీం!

చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్తో టాప్లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర, అంగద్ వీర్ సింగ్ బజ్వా, అనంత్ జీత్ సింగ్తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్లో 18 ఏళ్ల ఇషా సింగ్ చెలరేగింది. టీం ఈవెంట్లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె.. 25 మీటర్ల మహిళల ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్లో 24 ఏళ్ల షూటర్ అనంత్ జీత్ సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్లో 58/60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీల కువైట్కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీదీ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్లో చెలరేగింది. సింగపూర్ను ఏకంగా 13–0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝాంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5–0 తేడాతో ఓడి ఇంటిముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్లాండ్ జోడీపై విజయంతో రౌండ్–16లో అడుగు పెట్టింది జంట. ఈ–స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం ఐదో స్థానంలో నిలిచింది. పూల్–ఏ లో భాగంగా జరిగిన ఈ మ్యాచులో పాక్ చేతిలో 2–1 తేడాతో భారత్ ఓడింది.



## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ.. తేలిపోయిన మిడిలార్డర్..

### ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్.. బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్టు ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్తో కలిసి రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్వెల్ బౌలింగ్లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లీ కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మ్యాక్స్వెల్ బౌలింగ్లో స్ట్రెయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మ్యాక్స్వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లీపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్ రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లీ.. మ్యాక్స్వెల్ బౌలింగ్లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా.. ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లీ కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ (48) ఫర్వాలేదనిపించగా.. కేఎల్ రాహుల్ (26) పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ (8) కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్ర జడేజా (35) పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్వుడ్ రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచులు గెలిచిన భారత్ ఈ సిరీసును తమ ఖాతాలో వేసుకుంది.

## ఆ నలుగురూ సూపర్ హిట్.. వారి వల్లే గెలిచాం: కమిన్స్



వరల్డ్ కప్ ముందు వరుసగా ఐదు వన్డేలు ఓడిపోవడం అంటే మాటలు కాదు. ఆ టీం కాన్ఫిడెన్స్ దారుణంగా దెబ్బతిని ఉంటుంది. మెగా టోర్నీకి ముందు ఒక్క విజయం కోసం తహతహలాడుతూ ఉంటుంది. అదే ఆటను కనబరిచింది ఆస్ట్రేలియా. అన్ని విభాగాల్లో భారత్ కన్నా మెరుగ్గా రాణించి మూడు వన్డేల సిరీసులో చివరి మ్యాచ్లో ఘనవిజయం సాధించింది. ఇంతకు ముందు సౌతాఫ్రికాతో జరిగిన ఐదు వన్డేల సిరీసులో కూడా ఆసీస్ ఆకట్టుకోలేదు. కీలకమైన ప్లేయర్లు గాయా లతో జట్టుకు దూరంగా ఉండటంతో ఆ సిరీసులో చివరి మూడు మ్యాచులూ ఓడిపో యింది. ఇక భారత్లో అడుగు పెట్టిన తర్వాత కూడా ఆ టీం ప్లేయర్లు అందరూ పూర్తి ఫిట్గా కనిపించలేదు. దీంతో భారత్తో మూడు వన్డేల సిరీసుల తొలి రెండు మ్యాచుల్లో ఓడిపోయింది. ఇలా వరుసగా ఐదు మ్యాచులు ఓడిపోయిన చెత్త రికార్డుతో రాజ్ కోట్లో అడుగు పెట్టిన ఈ టీం.. రోహిత్, విరాట్ తదితరులు చేరిన భారత్ను ఎదుర్కో వాల్సి వచ్చింది. అయినా సరే పట్టువదలని కంగారూలు అన్ని విభాగాల్లో చెలరేగారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగుల్లో ఆకట్టుకున్నారు. దీంతో భారత్ను సరిగ్గా వరల్ కప్కు ముందు 66 పరుగుల తేడాతో చిత్తు చేశారు. ఈ విజయంపై మాట్లాడిన ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. 'స్టార్క్, మ్యాక్స్వెల్ మొదటి మ్యాచ్లో హిట్ అయ్యారు. చాలా గ్యాప్ తర్వాత వాళ్లు జట్టులోకి వచ్చారు. మ్యాక్సీ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్టార్క్ మంచి రిథమ్లో కనిపించాడు. దీంతో నేను చాలా హ్యాపీ. వరల్ కప్ ఆరంభంలో ట్రావిస్ హెడ్ అందు బాటులో ఉండడు. కాబట్టి మిచెల్ మార్ష్ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది' అని తెలిపాడు. 'ఈ మ్యాచులో మార్ష్, వార్నర్ ఇన్నింగ్స్ ఆరంభించిన తీరు అద్భుతం. వాళ్లను చూస్తే చాలా డేంజరస్ కాంబోలా కనిపించారు. గాయాల విషయానికొస్తే హెడ్, ఆష్టన అగర్ ఇద్దరికీ గాయాలవడం చాలా పెద్ద సమస్య. అగర్ కాఫ్ గాయంతో ఇంటికెళ్లాడు. ఎవరిని ఆడించాలనే విషయంపై కూర్చొని ఆలోచించుకుంటాం' అని చెప్పుకొచ్చాడు.

## ఆసియా గేమ్స్లో మెరిసిన తెలంగాణ బిడ్డ ఈషా సింగ్..

### హర్షం వ్యక్తం చేసిన కేసీఆర్

చైనాలో జరుగుతున్న ఆసియా గేమ్స్–2023 పోటీల్లో తెలంగాణ బిడ్డ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్ (షూటింగ్)లో ఈషా సింగ్ బృందం స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈషా సింగ్ బృందం 1,759 పాయింట్లతో భారత్కు గోల్ మెడల్ సాధించి, టీమ్ స్పిరిట్ను చాటిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలుచేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సీఎం అన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి, తెలంగాణ ఖ్యాతిని జగద్వితం చేయాలని సీఎం ఆకాంక్షించారు.



మనం సినిమా
manamcinema

## జపాన్ స్నో ఫెస్టివల్కు సాయిపల్లవి



అందం, అభినయం, డ్యాన్స్.. ఇలా జోనర్ ఏదైనా ఆ పాత్రలో జీవించేసే టాలెంటెడ్ భామల్లో టాప్లో ఉంటుంది సాయిపల్లవి. సిల్వర్ స్క్రీన్పై అచ్చ తెలుగు అమ్మాయిలా మెరిసిపోతూ ఫిదా సినిమాతో ప్రేక్షకులను ఫిదా చేసింది. మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రస్తుతం బిజీగా ఉన్న సాయిపల్లవి బాలీవుడ్లో ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్తో సాయి పల్లవి హీరోయిన్గా నటించనుందని మేకర్స్ ఇటివలే ప్రకటించారు. ప్రేమకథతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సునీల్పాండే దర్శకత్వం వహించబోతున్నాడు. యశ్రాజ్ ఫిలింస్ బ్యానర్లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుడగా.. ఈ సినిమా షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ మూవీ షూటింగ్ జపాన్లో జరుగనున్నట్లు తెలుస్తుంది. జపాన్లో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో సపోరో స్నో ఫెస్టివల్ జరుగుతుంది. ఈ ఫెస్టివల్ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు జపాన్కు వస్తుంటారు. అయితే ఈ ఫెస్టివల్లోనే ఈ మూవీ షూటింగును జరపడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. సాయిపల్లవి ప్రస్తుతం శివ కార్తికేయన్తో కలిసి ఎస్కే 21లో నటిస్తోంది. రాజ్కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది.

## సిద్ శ్రీరామ్ వాయిస్కు మ్యూజిక్ లవర్స్ ఫిదా..


### నెట్టింట ఎన్ని రీల్స్ చేశారో తెలుసా..?

ప్రతీ ఏడాది కొత్త కొత్త పాటలు మ్యూజిక్ లవర్సను పలుకరిస్తుంటాయని తెలిసిందే. పాటలెన్నీ లాంచ్ అయినా.. వాటిలో ఒకటి, రెండు పాటలు మాత్రమే ఆ ఏడాదంతా మార్మోగిపోతుంటాయి. అలాంటి ట్రెండ్ సెట్ చేసిన పాటల్లో టాప్లో ఉంటుంది నిజమే నే చెబుతున్నా సాంగ్. టాలీవుడ్ యువ హీరో సందీప్ కిషన్ ప్రస్తుతం ఊరు పేరు భైరవకోన చిత్రంలో నటిస్తున్నాడని తెలిసిందే. చాలా రోజుల క్రితమే లాంచ్ చేసిన ఈ పాట మ్యూజిక్ లవర్సను ఇంప్రెస్ చేస్తూ.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాప్ ట్రెండింగ్లో నిలుస్తోంది. సినిమాకు హైప్ తేవడానికి ఒక్క పాట చాలు. అలా ఈ పాట 50 లక్షలకుపైగా వ్యూస్తో టాప్లో నిలుస్తోంది. అంతే కాదు ఇన్స్టాగ్రామ్లో ఈ పాటకు లక్షల్లో రీల్స్, కవర్ వెర్షన్స్ చేశారంటే క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నిజమే నే చెబుతున్నా జానే జానా.. నిన్నే నే ప్రేమిస్తున్నా.. అంటూ సింగింగ్ సెన్సేషన్ సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాట ఆల్ టైమ్ సూపర్ హిట్ సాంగ్స్ జాబితాలో చేరిపోయింది.




శ్రీమణి రాసిన ఈ పాటను శేఖర్ చంద్ర కంపోజ్ చేశాడు. ఈ చిత్రంలో వర్ష బొల్లమ్మ హీరోయిన్గా నటిస్తోంది. హాస్య మూవీస్ బ్యానర్పై తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైన్మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. సినిమా విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది.

## మాస్ మహారాజ ఈగిల్ రిలీజ్ డేట్ ఫిక్స్




కార్తీక్ ఘట్టంనేని దర్శకత్వంలో మాస్ మహారాజా రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈగిల్ 2024 సంక్రాంతికి విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని జనవరి 13, 2024న థియేటర్లలో గ్రాండ్గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ధృవీకరించారు. ఈ సినిమా సంక్రాంతికి రాకపోవచ్చని కొన్ని ఊహాగానాలు వచ్చాయి, కానీ మేకర్స్ ఇప్పుడు క్లారిటీ ఇచ్చారు. విడుదల తేదీని తెలియజేస్తూ సరికొత్త పోస్టర్ను విడుదల చేశారు. పోస్టర్లో రవితేజ నిల్చుని ఉండగా, నిప్పంటించిన ఇల్లు కనిపిస్తుంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. కొన్ని నెలల క్రితం విడుదలైన గ్లింప్స్కి ప్రేక్షకుల నుండి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ బిగ్గీలో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దావ్జాంద్ సంగీతం అందిస్తున్నారు.

## ఆస్కార్ ఎంట్రీకి 2018 నామినేట్

కొన్ని నెలల కితం మళయాళ సినిమా దగ్గర వచ్చి సెన్సేషనల్ హిట్గా నిలిచిన చిత్రం 2018. మరి నిజ జీవిత సంఘటనల ఆధారంగా దర్శకుడు జూడే ఆంథోని తెరకెక్కించిన ఈ చిత్రం అందరినీ ఎంతగానో కదిలించింది. టాలెంటెడ్ హీరో తోవినో థామస్ హీరోగా మరింత మంది ముఖ్య నటులు నటించిన ఈ చిత్రం మళయాళంలో అయితే అప్పటి వరకు ఉన్న అన్ని సినిమాల రికార్డులు క్రాస్ చేసి బిగ్గెస్ట్ గ్రాసర్గా నిలిచి ఇండస్ట్రీ హిట్ అయ్యింది. అంతే కాకుండా తెలుగులో కూడా రిలీజ్ అయ్యి సంచలన విజయాన్ని నమోదు చేసిన ఈ చిత్రం లేటెస్ట్గా అరుదైన ఘనత అందుకుంది. మరి ప్రపంచ ప్రఖ్యాత అవార్డు ఆస్కార్స్ 2024 అవార్డ్స్కి గాను ఇండియా ఫిల్మ్ ఫెడరేషన్ వారు ఎంపిక చేసిన మొదటి చిత్రంగా ఇప్పుడు ఇది నిలిచింది. దీనితో ఈ గుడ్ న్యూస్ ఇండియా వైడ్గా మారింది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.